జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 76 విశాఖపట్నం | మంగళవారం 01, డిసెంబర్ 2020 | 8 పేజీలు | వెల : 5.00

## ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు

### తొలిరోజే టిడిపి సభ్యుల సస్పెన్షన్, గందరగోళం మధ్య పంచాయితీరాజ్ బిల్లు ఆమోదం



### రూల్ 77 ప్రకారం బాబుపై చర్యలకు సిఫార్సు

అమరావతి (ప్రజాపాలన) : "పంచాయతీరాజ్ చట్టసవరణ బిల్లుపై ఇంతకు ముందే సవివరంగా చర్చ జరిగింది. అసెంబ్లీలో చర్చ పూర్తయ్యాకే బిల్లును మండలికి పంపించారు. అక్కడ కొన్ని సవరణలతో ఆమోదం పొంది బిల్లు మళ్లీ శాసన సభకు వచ్చింది. ఈ బిల్లుపై ఇప్పటికే సుదీర్ఘ చర్చ జరిగినందున, మళ్లీ చర్చ జరపాలని ప్రతిపక్షం కోరడం సరైంది కాదు" అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి టీడీపీ సభ్యులకు హితవు పలికారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో భాగంగా పంచాయతీరాజ్ చట్టసవరణ బిల్లుకు ఆంధ్రప్రదేశ్ శాసన సభ సోమవారం ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో చర్చ జరగకుండానే బిల్లును ఎలా ఆమోదిస్తారంటూ ప్రతిపక్ష టీడీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో సీఎం జగన్ జోక్యం చేసుకుని ఈ మేరకు సభకు వివరణ ఇచ్చారు. 'ఇక్కడ ఆశ్చర్యం కలిగించే విషయం ఒకటి ఉంది. పంచాయతీరాజ్ చట్టానికి సంబంధించి గతంలోనే సభలో చర్చ జరిగింది. ఇంతకు ముందే ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. ఇక్కడ ఆమోదం పొందిన తర్వాత మండలికి పంపిస్తే, వారు దాన్ని వెనక్కి పంపించారు. ఆ తర్వాత మళ్లీ వారు నో చెప్పడానికి వీలు లేదు. ఇక్కడ 151 మంది శాసనసభ్యులు ఉన్న ఇదే సభలో ప్రభుత్వం గతంలో ఏమనుకుందో, దాన్నే తిరిగి ఆమోదిస్తున్నాం. ఇది కేవలం ఫార్మాలిటీ మాత్రమే. అయితే ఇది కొత్తగా పెడుతున్నట్లు, వారికి ఏమీ తెలియనట్లు విచిత్రంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు మళ్లీ కొత్తగా బిల్లు పెడతున్నట్లు అభ్యంతరం చెబుతున్నారు. ఎన్నికల్లో ఎవరైనా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా డబ్బు ఖర్చు పెడితే, ఆ తర్వాత వారిపై చర్య తీసుకునే విధంగా వినూత్నంగా ఈ చట్టం చేస్తున్నాం. ఎన్నికల్లో ఎవరూ డబ్బు ఖర్చు పెట్టకుండా చేయడం కోసమే ఈ చట్ట సవరణ. అదే విధంగా ఏ రకంగా ఎన్నికల ప్రక్రియ ఆలస్యం లేకుండా త్వరితగతిన పూర్తయ్యేలా మార్పులు చేస్తున్నాం. దీనిపై గతంలోనే విస్తృత చర్చ జరిగింది. ఇక్కడ ఆమోదించి మండలికి పంపిస్తే, వారు వెనక్కి పంపారు. కాబట్టి ఫార్మాలిటీగా ఇప్పుడు బిల్లును ప్రవేశపెట్టాం. అంతే తప్ప, ఆయన (చంద్రబాబు) ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు" అని స్పష్టం చేశారు. ఈ క్రమంలో బిల్లుపై చర్చ జరుగకుండానే ఆమోదం తెలిపారంటూ టీడీపీ సభ్యులు వాకౌట్ చేశారు.

వ్యవసాయంపై చర్చ కావాలని వాయిదా తీర్మానం ఇచ్చిన టీడీపీ.. అదే అంశంపై చర్చ జరుగుతుంటే సభ నుంచి నిష్క్రమించడం గమనార్హం. కాగా అసెంబ్లీ శీతాకాల సమావేశాల తొలి రోజున శాసనసభ వ్యవహారాల కమిటీ (బీఏసీ) సమావేశం తర్వాత సభ తిరిగి ప్రారంభం కాగానే, ఏపీ పంచాయతీ రాజ్ చట్టం సవరణ బిల్లు-2020ను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రవేశపెట్టగా సభ ఆమోదం తెలిపింది.

### వ్యవసాయ సాయంపై అసెంబ్లీ సీఎం జగన్ ప్రకటన

రైతులకు ప్రభుత్వం చేసిన మంచిని పక్కదోవ పట్టించేందుకే అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు డ్రామాలు ఆడారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు యాక్టర్ అయితే, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ అని ఆయన వ్యాఖ్యానించారు. వ్యవసాయ సాయంపై ముఖ్యమంత్రి సభలో ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. టీడీపీ ఎమ్మెల్యే రామానాయుడు ప్రశ్నలకు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. రామానాయుడు మాటలను చంద్రబాబు అడ్డుకుని రెచ్చిపోయారు. ఐదేళ్లు నేను ప్రతిపక్ష నేతగా ఉన్నా ఎప్పుడూ పోడియం వద్దకు రాలేదు. రాజ్యాంగ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాల్సిందే. రైతులకు సీఎం ఏం చేశారన్నది ప్రధానాంశం కాకుండా బాబు రాద్ధాంతం. ప్రకృతి వైపరీత్యంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం తమను ఎలా ఆదుకుంటుందా అని రైతులు ఎదురు చూస్తున్నారు. వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అయ్యింది.

### డిసెంబర్ 31లోగా పంటన నష్ట పరిహారం

గతంలో ఎప్పుడూ లేని విధంగా రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. భూగర్భ జలాలు కూడా బాగా పెరిగాయి. రైతులకు కొంత మేర నష్టం జరిగినా వారిని యుద్ధప్రాతిపదికన ఆదుకుంటున్నాం. ఏ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాం. మాది రైతు పక్షపాత ప్రభుత్వం అని గర్వంగా చెప్తున్నా. ఖరీఫ్ సీజన్‌లో పంట నష్టపోయిన రైతులను.. అదే సీజన్‌లోనే నష్టపరిహారం చెల్లించడం చరిత్రలో ఇదే తొలిసారి. రూ.126 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని అందించాం. అక్టోబర్‌లో వర్షాలు, వరదలతో పంట నష్టపోయిన రైతులకు.. నవంబర్‌లో రూ.132 కోట్ల నష్టపరిహారం అందించాం. నివర్ తుపాను వల్ల నష్టపోయిన వారిని ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. సహాయక శిబిరాల్లో ఉన్న ప్రతి వ్యక్తికి రూ.500 ఆర్థిక సాయం ఇవ్వాలని నిర్ణయించాం. ఈ నిర్ణయం వల్ల ప్రతి ఇంటికి రూ.2వేలు ఆర్థిక సాయం అందుతుంది. డిసెంబర్ 15లోగా పంట నష్టం అంచనాలను పూర్తి చేయాలని ఆదేశించాం. డిసెంబర్ 31లోగా పంట నష్ట పరిహారం చెల్లించాలని నిర్ణయించాం. నష్టపోయిన రైతులకు 80శాతం సబ్సిడీపై విత్తనాలు కూడా అందిస్తాం. ఇళ్లు, పశువులు, ఇతర నష్టాలను కూడా డిసెంబర్ 15లోగా అంచనా వేస్తాం. డిసెంబర్ 31లోగా నష్టపరిహారం అందిస్తాం. తుపాను, వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాం. వర్షాలతో దెబ్బతిన్న రోడ్లను, విద్యుత్ లైన్లను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాం. వర్షాల వల్ల

6 లో...

## రైతే దేశానికి వెన్నెముక : మోదీ



వారణాసి (ప్రజాపాలన) : దేశానికి రైతులే వెన్నెముకలని, రైతు ప్రగతే దేశ ప్రగతని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో పెరుగుతున్న కనెక్టివిటీ సేవల వల్ల రైతులకు మేలు జరుగుతోందని అన్నారు. వారణాసిలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ రైతుల నుద్దేసించి ప్రస గించా రు. గత కొన్నేళ్లుగా కాశీలో జరిగిన సుందరీకరణతో పాటు కనెక్టివిటీ సేవలు విపరీతంగా పెరిగాయన్నారు. దానివల్ల ఇప్పుడు ఎంతో లాభం చేకూరుతోందని మోదీ అన్నారు. హైవేలు, బ్రిడ్జిలు, ఫ్లైఓవర్ల సంఖ్య పెరగడం, పలు చోట్ల రోడ్లను వెడల్పు చేయడం వల్ల ట్రాఫిక్ జాం సమస్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. దేశంలో కనెక్టివిటీ పెరుగడం వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుంది. గత కొన్నేళ్లుగా గ్రామాల్లో ఆధునిక గోడౌన్‌లు నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీనికోసం రూ.లక్ష కోట్ల వరకు నిధులు కూడా ఏర్పాటు చేశామన్నారు. వారణాసిలో పెరిషబుల్ కార్గోను ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడి రైతులు ఎంతో లాభపడుతున్నారని, తమ పంటలను నిల్వ చేసుకునేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ప్రధాని అన్నారు. ఈ స్టోరేజీ సౌకర్యం ఏర్పాటైన తరువాత వారణాసిలో సాగు స్థాయి కూడా గణనీయంగా పెరుగుదల వచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. వ్యవసాయంలో ఇతర దేశాలతో పోల్చితే భారత్‌కు గొప్ప గుర్తింపుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సరికొత్తగా తీసుకొచ్చిన వ్యవసాయ చట్టం వారికి మరింత సహకరిస్తుందని చెప్పారు. ఇన్నాళ్లూ చిన్ని మార్కెట్లకు పరిమితమైన రైతులకు ఇప్పుడు దేశ వ్యాప్తంగా మార్కెట్ కల్పించేందుకు ఈ చట్టాలు ఉపయోగపడతాయని, ఒకవేళ ఎవరైనా పాత విధానంలోనే లావాదేవీ లు జరపాలనుకున్నా వారిపై ఎలాంటి ఒత్తిడి లేదని మోదీ చెప్పారు. 'కొత్త చట్టాలు రైతులకు చట్టబద్ధమైన సంరక్షణ లభిస్తుంది. మార్కెట్ బయట జరిగే అక్రమ లావాదేవీలను నిలువరించడమే ఈ చట్టాల ముఖ్య ఉద్దేశం. దీనివల్ల చిన్న రైతులు కూడా అక్రమ లావాదేవీలపై ఫిర్యాదు చేయవచ్చు. దీనివల్ల వారు మోసాలకు గురి కాకుండా ఉంటారు. ప్రభుత్వం చట్టాలు చేసి.. వాటిని అమలు చేస్తుంది. అయితే వాటిని సమర్థించే వారితో పాటు వ్యతిరేకించేవారు కూడా ఉంటారు. భారత్‌లో మాత్రమే కాదు.. ప్రజాస్వామ్య దేశాల్నింటిలో ఇది సర్వసాధారణం. అయితే కొద్ది కాలంగా ఇందుకు భిన్నంగా సాగుతోంది. ఒకప్పుడు ప్రభుత్వ నిర్ణయాలు నచ్చని వారు స్వయంగా వాటిపై పోరాడేవారు. కానీ ఇప్పుడు వెనకనుంచి ప్రజలను రెచ్చగొడుతున్నారు. వారిలో భయాందోళనలు కలిగించి ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచడమే ధ్యేయంగా పన్నాగాలు పన్నుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల అలా జరుగుతుంది. ఇలా జరుగుతుంది అంటూ ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నారు. ఇంతవరకు జరగకపోయినా.. ఇకముందు జరగే అవకాశం లేకపోయినా.. అలాంటి దినిపై రచ్చ చేస్తున్నారు. రైతు బిల్లుల విషయంలో కూడా ప్రస్తుతం ఇదే జరుగుతోంది. విచిత్రంమేంటంటే ఇప్పుడు మాపై బురద జల్లుతున్నవారే దశాబ్దాల పాటు దేశాన్ని, రైతులను భ్రష్టు పట్టించార'ని ప్రధాని మోదీ మండిపడ్డారు. ఎంఎస్‌పీ(కనీస మద్దతు ధర)పై కూడా ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఎస్‌పీ ద్వారా రైతులకు అతి తక్కువ ధర లభిస్తుందని, దీనిని అడ్డం పెట్టుకుని రైతులను ఏళ్లుగా మోసం చేస్తున్నారని మోదీ ఆరోపించారు. రైతు రుణ మాఫీ పేరుతో అక్కడి ప్రభుత్వాలు పెద్ద పెద్ద ప్యాకేజీలు ప్రకటించేవని, కానీ ఆ ప్రతిఫలాలు కింది స్థాయి రైతులకు అందేవి కాదని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. రుణ మాఫీలతో కూడా రైతులు తీవ్రంగా మోసపోయారనే విషయం దీంతో అర్థమైపోతోందని చెప్పుకొచ్చారు. రైతులకు ప్రకటించిన వందల కోట్ల పథకాలు ప్రకటిస్తే వారికి కేవలం 15 పైసల వంతే చేరుతుందని, అంటే పథకాల్లో కూడా రైతులు మోసపోతున్నారని మోదీ అన్నారు. ఎప్పుడైతే గతం మొత్తం మోసాలతో నిండిపోయి ఉంటుందో అప్పుడు ఆ మోసానికి గురైన వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తడంలో తప్పులేదని, అలాగే దశాబ్దాలుగా మోసం చేసిన వారు అసత్యాలతో తమ తప్పులను కప్పిపుచ్చుకోవడంలో విశేషమేమీ లేదని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు.

## సీఎం జగన్‌పై అందరికీ నమ్మకం ఉంది..

### ఎమ్మెల్యేలు కొలుసు పార్థసారథి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి

అమరావతి (ప్రజాపాలన) : చంద్రబాబు హయాంలో రైతులు చనిపోయినా.. కనీసం ఆదుకోలేదని.. వైఎస్ జగన్ ప్రభుత్వంలో కేవలం 20 రోజుల్లో ఎన్యుమరేషన్ పూర్తవుతుందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో ఆరు నెలలైనా ఎన్యుమరేషన్ పూర్తయ్యేది కాదు. కోవిడ్ కష్ట కాలంలో కూడా రైతులకు నెల రోజుల్లో నష్టపరిహారం ఇస్తున్నారు. లైలా తుపాను నష్టపరిహారం ఇవ్వమంటే... ఆ తుపాను తన హయాంలో రాలేదని సిగ్గులేకుండా చెప్పిన వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు. "చంద్రబాబు హయాంలో రైతులు వరి పండించేందుకు భయపడేవారు. రైతులు కొవ్వెక్కి సుబాబుల్ పండిస్తున్నారని చెప్పిన వ్యక్తి ఆయన. చంద్రబాబు హయాంలో పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు రోడ్లపై టమాటాలు పారేసిన రోజులు చూశాం. చరిత్రలో ఇంత వేగంగా నష్టపరిహారం ఇచ్చిన దాఖలాలు ఎక్కడా లేవు. ముఖ్యమంత్రి న్యాయం చేస్తారని అందరికీ నమ్మకం ఉందని" పార్థసారథి అన్నారు.

### రైతులను గుండెల్లో పెట్టుకున్నారు: ఎమ్మెల్యే కాకాణి

రైతులను చంద్రబాబు ఏనాడూ పట్టించుకోలేదని ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. సీఎం జగన్ రైతులను గుండెల్లో పెట్టుకున్నారన్నారు. గ్రామ స్థాయి నుంచే ధాన్యం సేకరిస్తున్నారు. చంద్రబాబు ట్విట్టర్‌లో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. ఆయన ట్వీట్‌లు నిజమైతే




రాజకీయ సన్యాసం చేస్తానని ఎమ్మెల్యే కాకాణి సవాల్ విసిరారు. ఎన్నికల ముందు పెట్టిన పథకాన్ని అన్నదాత సుఖీభవ అనాలా? చంద్రబాబు సుఖీభవ అనాలా? అని ప్రశ్నించారు. చంద్రబాబు, కరువు.. కవల పిల్లలు అంటూ ఆయన ఎద్దేవా చేశారు. "జగన్ అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్రంలో జలకళ సంతరించుకుంది. 18 నెలల్లో రూ.78వేల కోట్ల సంక్షేమ పథకాలు అందించారు. జగన్ లాంటి ముఖ్యమంత్రి రావడం రైతుల పాలిట వరం. రైతులను అడ్డం పెట్టుకుని నీరు-చెట్టు పథకంతో చంద్రబాబు దోచుకున్నారు. చంద్రబాబు ఎగ్గొట్టిన ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించాం. చంద్రబాబు హయాంలో రైతులు కూలీలుగా మారారని" కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

## చంద్రబాబుది బషీర్‌బాగ్ కాల్పుల చరిత్ర



గుడివాడ అమర్‌నాథ్

విజయవాడ (ప్రజాపాలన) : రైతులు, వ్యవసాయం గురించి మాట్లాడే నైతికత ప్రతిపక్ష నేత చంద్రబాబుకి లేదని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. ఆయన అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం పట్ల టీడీపీకి చిత్తశుద్ధి ఉంటే 23 సీట్లు ఎందుకు వస్తాయని ప్రశ్నించారు. బషీర్‌బాగ్‌లో రైతులపై కాల్పులు జరిపిన చరిత్ర చంద్రబాబుదని మండిపడ్డారు. దివంగత వైఎస్సార్ ఉచిత విద్యుత్ అంటే కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలని విమర్శించిన బాబుకు రైతుల గురించి మాట్లాడే హక్కు లేదని దుయ్యబట్టారు. ప్రతీ విషయాన్ని రాజకీయం చేయడం చంద్రబాబుకి అలవాటన్నారు. తమది రైతుల సంక్షేమ ప్రభుత్వమని, పార్టీ పేరులోనే రైతు ఉందని గుర్తుచేశారు. 'నివర్' తుపాన్‌తో నష్టపోయిన రైతాంగాన్ని ప్రతిపక్షనేతగా పరామర్శించని బాబు అసెంబ్లీలో రైతుల గురించి ఏం మాట్లాడతారని సూటిగా ప్రశ్నించారు. రూ. 86 వేల కోట్లను మాఫీ చేస్తానని గత ఎన్నికలలో హామీ ఇచ్చి ఎంత మాఫీ చేశారో చెప్పగలరా అని నిలదీశారు. రాష్ట్రంలో 50 లక్షలమంది రైతులకి రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం తమదని నివర్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులందరినీ అసదుకుంటామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారని తెలిపారు. రైతులకి వేలకోట్ల రూపాయిలని బకాయిలు పెట్టిన చంద్రబాబు రైతుల గురించి ఏముఖం పెట్టుకుని మాడ్లాడతారని గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ.. రైతు పేరు ఎత్తే అర్హత చంద్రబాబుకు లేదన్నారు. రైతు ద్రోహి, రైతులను అరెస్ట్ చేయించిన ఘనత చంద్రబాబుదని మండిపడ్డారు. తుఫాన్ వల్ల నష్ట పోయిన రైతులను ఏనాడు చంద్రబాబు ఆదుకోలేదన్నారు. రైతు పక్షపాతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తుఫాన్ పరిహారం ప్రకటించిన తర్వాత చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ శీతాకాల సమావేశాలు సోమవారం ఉదయం 9 గంటల సమయంలో ప్రారంభమయ్యాయి. మొదటి అంశంగా సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఐదు రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో నిర్ణయించారు.



అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం

Ambedkar Rajaneethi Movement (ARM)



www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు

1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
    ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
    సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతీ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా
ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం

అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా
చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.

జై భీం, జై ఫూలే, జై బహుజన

సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్


# సంతరించుకున్న కార్తీకమాస శోభ

కంచికచర్ల నవంబర్ 30 (ప్రజాపాలన) : కంచికచర్ల శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం సా యంత్రం మరియు సోమవారం తెల్లవారుజామున నుండే పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజలు నిర్వ హించడమే కాక 365 వత్తులు వెలిగించి స్వామి వారి ని దర్శించుకొని, జోలతోరణం నాని తిలకించి తరిం చారు అనంతరం స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపాకాటాక్షలకు పాత్రులు కాగలరని ఆలయ ప్రధాన అర్చకులు కాకాని పవన్ బాబీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆల య ప్రధాన అర్చకులు కాకాని పవన్ (బాబీ) మాట్లా డుతూ కార్తీక పౌర్ణమి అటు శివునికి, ఇటు విష్ణుమూ ర్తికి కూడా ప్రియమైన రోజు. ఈరోజున దీపం వెలిగిస్తే మనం తెలిసీ తెలీక చేసే పాపాలన్నీ హరించుకుపో తాయి. కార్తీక సోమవారాల్లో, కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేయిస్తారు. ఈ విశిష్ట దినాన సత్యన్నా రాయణ వ్రతం చేసుకోవడం చాలా శ్రేష్ఠం. ప్రధానంగా కార్తీక పౌర్ణమి నాడు తెల్లవారు జామున సముద్రంలో లేదా నదిలో స్నానం చేయడం శుభప్రదం. నదిలో స్నానం చేసే అవకాశం లేనివారు ఉదయానే లేచి స్నా న జపాలు ముగించి ఆలయానికి వెళ్లి దేవుని దర్శం చుకుంటారు. ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు. రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి. ఈ ఒత్తులు. కొందరు దీపా లను అరటిదొన్నెపై ఉంచి నదిలో లేదా కొలనులో వ దులుతారు. ఇంకొందరు శివాలయంలో దీపాలు వెలి గిస్తారు. ఆ వీలు లేనివారు ఇంట్లోనే దేవునిముందు లేదా తులసికోట ఎదుట దీపం వెలిగిస్తారు. కార్తీక



పౌర్ణమి నాడు శివాలయంలో దీపారాధన చేయడం అం టే ముక్కోటి దేవతలను పూజించడమే.సకల పుణ్య నదుల్లో స్నానం చేసిన ఫలం దక్కుతుంది. కార్తీక పౌర్ణమినాడు చేసే దీపారాధనతో ఇహలోకంలో సుఖ సౌఖ్యాలు, పరలోకంలో ముక్తి లభిస్తాయి. ఈ కార్తీక పౌర్ణమి రోజున ఉసిరికదానం చేయడం వల్ల దారి ద్ర్యం తొలగిపోతుంది. ఈ రోజు లలితాదేవిని సహస్ర నామాలతో పూజిస్తే ఆ దేవి మనకు సకల ఐశ్వ ర్యా లు కలిగిస్తుంది. ఈ కార్తీక పౌర్ణమి రోజున దీపారాధన చేయడం వల్ల శివుని అనుగ్రహం కలుగుతుందనీ, ఆ రిపోయిన దీపాన్ని వెలిగించినా పుణ్యం కలుగుతుం దని పూర్వీకులు చెబుతుంటారని తెలిపారు ఈ కా ర్యక్రమాల్లో అసంఖ్యాకగా భక్తులు పాల్గొన్నారు.

## సంప్రదాయంగా బద్దంగా కార్తీక పౌర్ణమి పూజలు



చీరాల ప్రజాపాలన : కార్తీక పౌర్ణమి సందర్భంగా చీరాల ఓడ రేవు తదితర సముద్ర తీర ప్రాంతాల్లో సోమవారం సంప్రదాయ బద్దంగా పూజలు జరిగాయి. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సముద్రుడికి మొక్కులు తీర్చి అభిషేకాలు నిర్వహించారు. దీపాలతో హారతి పలికారు పోలీస్ శాఖ వారి విఘ్నప్తి నేపథ్యంలో కరోనా జాగ్రత్తలు తీసుకున్నారు.

## భూగర్భ డ్రైనెజ్‌కు మరమ్మతులు చేయాలనీ ఎంపిడివో కు వినతి





వేటపాలెం, (ప్రజాపాలన): గ్రామంలోని మార్కెట్ ఏరియాలో భూగర్భ డ్రైనెజ్ నుండి నీరు బయటకు వచ్చి మురుగు పేరుకుపాయిందని స్థానికులు ఎంపిడివో కె నేతాజీ కు పిర్యాదు చేశారు. గత సంవత్సర కాలంగా పరిస్థితి ఇలాగే ఉందన్నారు. మరమత్తులు చేపట్టాలని పారిశుధ్య అధికారులకు, కార్మికులకు పలుమార్లు విన్నవించిన పరిస్థితి మరలేదన్నారు. దీని వల్ల ఆ ప్రాంతమంతా మురుగు పేరుకుపోయి కొలనులా మారిందని పేర్కొన్నారు. దీని వల్ల అ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతూ ఈగలు, దోమలకు ఆవాస ప్రాంతంగా మారిందన్నారు. ఇటివల నివర్ తుఫాన్ వల్ల ఈ డ్రైనెజ్ మురుగునీరు ఇళ్ళలోకి వచ్చినదని తెలిపారు. అంతే కాకుండా కప్పలు, తేళ్ళు, బొద్దింకలు, పురుగులు, కాలుజెర్రిల వంటి విషపురుగులు ఇళ్ళలోకి వస్తున్నాయన్నారు. దీని వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు మహిళలు వీటి బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా మురుగు పేరుకుపోవడం వలన సీజనల్ వ్యాధులు వస్తున్నాయని వెల్లడించారు. పరిస్థితి ఇలాగే ఉంటే అంటువ్యాధులు వచ్చి ఆరోగ్యాలు దెబ్బతింటాయని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపిడివో కె నేతాజీ స్పందిస్తూ వెంటనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## వృద్ధులకు అనాధ పిల్లలకు కార్తీక వన భోజనం



రాజుపాలెం ప్రజా పాలన : నెమలిపురి గ్రామానికి చెందిన కంకణం పాటీ కోటేశ్వరరావు జ్ఞాపకార్థం గా భార్య కుమార్తె కుమారులు రాజుపాలెం మండలం వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో సోమవారం ఉదయం పూట టిఫిన్ మధ్యాహ్నం పూట భోజనం ఆశ్రమంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు వృద్ధులకు చలి కోట్లు పంపిణీ చేశారు ముందుగా ఆయన చిత్రపటానికి తన కుటుంబ సభ్యులు పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో భార్య అనురాధ కుమార్తె అనిత కుమారులు సతీష్ నవీన్ చైర్మన్ గరికపాటి శంకర్రావు పాల్గొన్నారు.

## ఐదో వార్డ్ అంగన్వాడీ కార్యకర్తకు చార్జి మెమో : సిడిపిఓ




పొన్నూరు ప్రజాపాలన : పట్టణంలోని ఐదవ వార్డు అంగన్వాడి సెంటర్ కార్యకర్త శ్రీదేవి తన సిబ్బంది పట్ల నిత్యం అసభ్యకరంగా మాట్లాడుతూ దూషిస్తుంది. ఈ నేపథ్యంలో సిబ్బంది సీడీపీఓ వెంకటరమణ కు ఫిర్యాదు చేశారు. సిడిపిఓ వెళ్లి విచారించారు. ఈ సందర్భంగా సిడిపిఓ తన కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. గత కొంత కాలంగా ఈ సెంటర్లో అనేక ఆరోపణలు వస్తున్నాయని, పూర్తి విచారణ చేపడతాం అని పేర్కొన్నారు. శ్రీదేవి సిబ్బందిపై అసభ్యంగా దూషించిన దానిపై చార్జీ మెమో ఇస్తున్నట్లు స్పష్టం చేస్తున్నారు. సదరు సెంటర్లో చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు అందించాల్సిన పౌష్టిక ఆహార పదార్థాలు దారి మళ్లుతున్నాయని ఆరోపణలున్నాయి. గట్టిగా అడిగిన లబ్దిదారులకు నగదు ఇచ్చి పంపిన సందర్భాలున్నాయి.

## ప్రతి పౌరునికి సమన హక్కు కల్పిస్తాం: తహసీల్దారు



వేటపాలెం, (ప్రజాపాలన): సమాజంలో పౌరులందరికి భారత దేశ రాజ్యాంగం సమన హక్కు కల్ప%శీ%చిందని వేటపాలెం తహసీల్దారు కె ఎల్ మహేశ్వరరారు అన్నారు. సివిల్ రైట్స్ డే పురస్కారించు కొని సోమవారం మండల పరిధిలోని రామన్నపేట పంచాయతి పాలేటి నగర్ లో జరిగిన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలేటినగర్లో ఉన్న 70 కుటుంబాలకు వాలంటీర్ ను ఏర్పాటు చేశామన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని త్వరితగతిన సచివాలయం ద్వారా



పరిష్కరిస్తామన్నరన్నారు. ముఖ్యంగా పాలేటి నగర్ వాసులు తమకు బైపాస్ రోడ్ కలుపుతూ నడక సాగించడానికి రోడ్ నిర్మాణాన్ని అడిగారని దానిని పరిష్కరిస్తామన్నరు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు కె ఎల్ మహేశ్వరరారు, ఎస్ సి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ పార్వతికి గురువు ఆశీర్వచనాలు



పొన్నూరు (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్ పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతిని శ్రీ సాక్షి భావనారాయణస్వామి సంస్కృత కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు (ప్రిన్సిపాల్) డాక్టర్ వేదాల వెంకట సీతారామాచార్యులు సోమవారం మంగళగిరిలోని లక్ష్మీపార్వతి కార్యాలయంలో కలిసి ఆశీస్సులు అందజేశారు. లక్ష్మీపార్వతి పొన్నూరులోని సంస్కృత కళాశాలలో విద్యనభ్యసించారు. తమ సంస్కృత కళాశాలలో విద్యనభ్యసించిన లక్ష్మీపార్వతి తెలుగు అకాడమీ చైర్ పర్సన్ గా నియమితులైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురువు వేదాల, విద్యార్థిని లక్ష్మీపార్వతి ఇరువురు కొద్దిసేపు గత జ్ఞాపకాలను నెమరువేసుకొన్నారు. గురువు వేదాల లక్ష్మీపార్వతికి ఆశీస్సులు అందించారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. రాక రాక వచ్చిన గురువు వేదాలను లక్ష్మీపార్వతి పట్టువస్త్రాలతో ఘనంగా సత్కరించి గురు భక్తిని చాటుకొన్నారు. వేదాల వెంట పూర్వ విద్యార్థి పేరిరెడ్డి, తదితరులున్నారు.

## పంట నష్ట పరిహారాన్ని అందించాలి




పొన్నూరు (ప్రజాపాలన) : నివర్ తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆర్థికంగా పరిహారం అందించి ఆదుకోవాలని పొన్నూరు తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం పొన్నూరు తహశీల్దార్ డి.పద్మనాభుడుకు వినతి పత్రం సమర్పించారు. నివర్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకోవాలని, గ్రామాలలో ప్రభుత్వం వారే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తడిచిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చెయ్యాలని, దేవదాయా భూములను సాగుచేస్తున్న కౌలు రైతులకు కౌలు మినహాయింపు ఇవ్వాలని అలాగే ప్రభుత్వం వివక్షత చూపకుండా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్స్ మాదల వెంకటేశ్వరరావు, నన్నపనేని ప్రభాకర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు బొర్రు రామారావు, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ బండ్లమూడి బాబురావు, చలంశెట్టి సీతారామయ్య , తెలుగుయువత మండల అధ్యక్షులు మొవ్వ వెంకట కృష్ణ, గరిగంటి సాయి బాబు, రాధాకృష్ణ, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీలో తగ్గిన సరుకుల రవాణా చార్జీలు

### డి.ఎం అబ్దుల్ సలామ్



నరసరావుపేట (ప్రజాపాలన) : ఏపీఎస్ఆర్టీసీలో రవాణా సరుకుల చార్జీలు తగ్గించినట్లు నరసరావుపేట డిపో మేనేజర్ ఎస్.కె అబ్దుల్ సలామ్ తెలియజేశారు. ఆర్టీసీలో ఇప్పటివరకు ఉన్న సరుకు రవాణా చార్జీలను 50శాతం మేర తగ్గించడ మైనదని తెలిపినారు. తగ్గిన రవాణా చార్జీలు 10టన్నుల లోడ్‌కు 200వందల కిలోమీటర్ల వరకు కిలోమీటరుకు 50 రూపాయలు, 201నుంచి 300 కిలోమీటర్ల వరకు కిలోమీటరు కు 49 రూపాయలు, 301 నుండి 400 వరకు కిలోమీటరు కు 48 రూపాయలు, 401 నుండి 500 వరకు కిలోమీటరు కు 47 రూపాయలు, 501నుండి 600 వరకు 46 రూపాయలు, 601 నుండి 800 వరకు కిలోమీటరు కు 45 రూపాయలు, 801 నుండి 900 వరకు కిలోమీటరు కు 44 రూపాయలు, 901 నుండి 1000 వరకు 43 రూపాయలు, 1001 నుండి 1100 వరకు కిలోమీటరు కు 42 రూపాయలు, 1101 నుండి 1200 వరకు కిలోమీటరు కు 41 రూపాయలు, 1200 వందల కిలోమీటర్ల కన్నా ఎక్కువ ఉన్నా కూడా కిలోమీటరు కు 40 రూపాయల వరకు తగ్గించడమైనది. మరియు 500 కేజీల పైబడిన ప్రతి సరుకును పార్ట్ లోడుగా అనుమతించబడును. 3 టన్నుల పైన లోడు ఉంటే ఫ్రీ పిక్ అప్ ఏర్పాటు చేయబడును. సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్ బస్సులలో రూఫ్ టాప్ మరియు డిక్కీలు నెలవారి మరియు రోజు వారి పద్ధతిని సరుకుల రవాణాకు అద్దెకు ఇవ్వబడును. 24 గంటలలో రాష్ట్రంలోని ఏ ప్రదేశానికి అయినా డెలివరీ ఇవ్వబడును. రవాణాకు సంబంధించి నటువంటి మిర్చి పత్తి ధాన్యం కందులు బియ్యం మందులు మరియు పచ్చి సరుకు అయినటువంటి కూరగాయలు పండ్లు మరియు ఇంటి సామాన్లు బదిలీ చేయడం తదితర వస్తువులు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతమునకు త్వరిత గతిన అత్యంత భద్రతతో రవాణా చేయబడును. కావున ఈ సదవకాశాన్ని నరసరావుపేట పట్టణ మరియు పరిసర గ్రామ ప్రజలు వినియోగించుకోగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు డిఎం 9959225428, ఎటిఎం 7331147265, టిఐ 7382860415, డిఎంఇ 7382896125.

## డిసెంబర్ 25 లోగా టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందించాలి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి



నరసరావుపేట (ప్రజాపాలన) : డిసెంబర్ 25 లోగా లబ్దిదారులకు టిడ్కో గృహాలను భేషరతుగా అప్పగించాలని భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టిరామకృష్ణ ప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు.సోమవారం రామ కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తమ ఎన్నికల వాగ్దానంలో పేదలకు ఉచితంగా ఇల్లు నిర్మించి ఇస్తాము అని చెప్పటం జరిగినదని అన్నారు.కానీ ఇప్పటి వరకు కూడా కేంద్ర ప్రభుత్వ గృహ నిర్మాణ పధకం అయిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన కు స్టేట్ లెవెల్ నోడల్ ఏజెన్సీ అయిన టిడ్కో నిర్మించిన గృహాలను ఇంతవరకు లబ్దిదారులకు అందచేయటం జరుగలేదని, సరికదా టిడ్కో గృహాల సముదాయాల వద్ద మౌలిక వసతుల సదుపాయాలు కల్పించటం కూడా జరగలేదని అన్నారు. దీని వలన ఏళ్ళు గడుస్తున్నా లబ్ధిదారులకు తీవ్ర నిరీక్షణ తప్ప ఒరిగినది ఏమీలేదు. ఈ మధ్య ముఖ్యమంత్రి డిసెంబరు 25 లోగా టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పచెపుతాము కానీ వారికి రెండు రకాల ఆప్షన్లను ఇస్తున్నాము అంటూ ప్రకటనలు జారీ చేయడం విచారకరం అని అన్నారు. ఆనాడు పేదలకు ఉచిత నివాస గృహాల కేటాయింపులో మాట తప్పం మడమ తిప్పం అని చెప్పి ఈనాడు కౌన్ బనేగా టిడ్కో గృహాధిపతి అనే రీతిలో ప్రజలను తప్పుదోవ పట్టించి కాలయాపన చేసే రీతిలో జరిగే వ్యవహారం చూస్తుంటే అసలు పేదవాడి సొంతింటి కల సాకారమవుతుందా అనే సందేహం కలుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పధకానికి స్టేట్ లెవెల్ నోడల్ ఏజన్సీ అయిన టిడ్కో ప్రకటనలలో భారత ప్రధాని నరేంద్రమోదీ ఫోటో ప్రచురించకపోవటం చాలా శోచనీయం. ముఖ్యమంత్రి డిసెంబర్ 25 లోగా టిడ్కో గృహాల వద్ద పూర్తి మౌళికవసతుల సదుపాయాలు కల్పించి లబ్దిదారులకు బేషరతుగా ఎటువంటి షరతులు,ఆప్షన్లు లేకుండా టిడ్కో గృహాలను అప్పగించాలని భారతీయ జనతా పార్టీ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అంగరంగ వైభవంగా సరంగదరేశ్వరుడి కార్తీక పౌర్ణమి వేడుకలు పాల్గొన్న డా. గడ్డం ప్రసన్న లక్ష్మి



దాచేపల్లి (ప్రజాపాలన) : దాచేపల్లి మండలంలోని సారంగ పల్లి అగ్రహారం సారంగా కొండపై స్వయంభుగా శ్రీసారంగాదరేశ్వరుని స్వామి వారి సన్నిధిలో శ్రీ కార్తీక పౌర్ణమి సోమవారం సందర్భంగా ప్రసన్న లక్ష్మి కల్చరల్ పోండేషన్ వ్యవస్థాపకులు థి గ్రేట్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డు గ్రహీత డా. గడ్డం ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో 108 దుర్గమాతల అవతార మహా జాతర కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాలనుండి వేలాదిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ, ధర్మకర్తల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగించటం జరిగింది. ఈ సదర్భంగా డా. గడ్డం ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ మనుషుల్లో ఆధ్యాత్మికత, బంధాలు,అనుబంధాలు పెంపొందించేందుకు దేవాలయంలో జరిగే ఉత్సవాలతి సాధ్యమవుతుందని అటవీ ప్రాంతంలో ఉండే సారంగదరుడి ఆశిషులు భక్తులందరి పై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజక వర్గ ప్రసన్న లక్ష్మి కల్చరల్ పౌండేషన్ సెక్రెటరీ మేడి జాన్ పాల్.

## పల్నాడు జిల్లాను ఏర్పాటు చేయాలని సంతకాలు సేకరణ

### పల్నాడు జిల్లా సాధన కమిటీ



దాచేపల్లి (ప్రజాపాలన) : పల్నాడును ప్రత్యేక జిల్లాగా ప్రకటించి, గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లాను ఏర్పాటు చెయ్యాలని పల్నాడు జిల్లా సాధన కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో దాచేపల్లి లోని కేసానుపల్లి రోడ్డులో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని దాచేపల్లి మండల జేఏసీ నాయకులు నిర్వహించడం జరిగింది. పార్టీలకు అతీతంగా ఈ ఉద్యమంలో ప్రతి ఒక్క పల్నాడు పౌరుడు పాల్గొని గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లాని ఏర్పాటు చేసేంత వరకూ ఉద్యమించాలని విజ్ఞప్తి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణా సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, ఫ్రెండ్స్ ట్రూ సర్వీసెస్ అధ్యక్షులు తంగెళ్ల శ్రీనివాసరావు, బుర్రి కొండలు, నర్రా పుల్లయ్య, పగడాల భాస్కరరావు, రుద్రాల అచ్చారావు, బెల్లంకొండ బద్రి, హాఫీజ్, అహ్మదా, బుల్లెట్ గఫూర్ మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల కుల పెద్దలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి పై మాజీ ఉప సభాపతి మండలి ఘాటైన విమర్శలు

- డెల్టా ఆధునీకరణ పనులపై దమ్ముంటే సీబీఐ విచారణ జరిపించాలి
- కృష్ణా అభయారణ్యం యాక్టు ఎప్పుడు పెట్టారో తెలియకపోవడం దురదృష్టం
- చట్టాలను ఖచ్చితంగా అమలు చేయకుంటే దివి ప్రాంత మనుగడకే ముప్పు
- జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకుని విచారణ నిర్వహించాలి



కోడూరు (ప్రజాపాలన) : మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ డిమాండ్– ఇటీవల వచ్చిన నివార్ తుఫాన్ కారణంగా పంట నష్టపోయి సమస్యలు ఎదుర్కొంటున్న రైతుల విషయంలో అధికార ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు తారా స్థాయికి చేరాయి ఈ సందర్భంగా సోమవారం కోడూరు లో పర్యటించిన మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్. డెల్టా ఆధునీకరణ పనులపై చేతనైతే..దమ్ముంటే సీబీఐ విచారణ జరిపించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకి సవాల్ విసిరారు. ఆధునీకరణ పనుల్లో లోపాలు ఉంటే అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తుంటే మీరు ఏం సాధించారని అధికార పార్టీని ప్రశ్నించారు. నియోజకవర్గంలో చట్టాల ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతుందనీ అందుకు తగిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని ఆధారాలు లేకుండా తాను మాట్లాడటం లేదనీ ప్రతి విషయంపై జిల్లా కలెక్టర్ కు లేఖ రాసినా కలెక్టర్ స్పందనే లేదని అన్నారు. సోమవారం కోడూరు మండలంలోని పలు గ్రామాల్లో పంట నష్టాన్ని పరిశీలించిన మండలి అక్కడి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆదివారం కోడూరు మండలంలో పర్యటించిన సమయంలో డ్రైనేజీకి అడ్డుకట్ట వేయడం కారణంగా ముంపు సమస్య తలెత్తిందనీ. అడ్డుకట్ట తొలగించడంతో నీరు వెళుతోందని రైతులు తెలియజేశారన్నారు. తుఫాను నివారణ నిరంతర కార్యాచరణను ఖచ్చితంగా అమలు చేస్తే ఇంత పంట నష్టం జరిగేది కాదన్నారు. గతంలో సాగునీటి సంఘాలు మరమ్మతులు చేసేవనీ.. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సాగునీటి సంఘాలను త్రిశంఖు స్వర్గంలో పెట్టారని తెలిపారు. కొత్త ప్రభుత్వం 18 నెలలుగా దివి రైతులకు ఏ పని చేయలేదని ఆయన విమర్శించారు. రైతాంగ సమస్యలు తెలుసుకున్న తాను మాట్లాడిన మాటల పై అవనిగడ్డ ఎమ్మెల్యే విషయాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారనీ. సమాధానం చెప్పకపోవడం భావ్యం కాదనే తాను మాట్లాడుతున్నానని అన్నారు. డెల్టా ఆధునీకరణకు అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్సార్ శంకుస్థాపన చేశారనీ.. ప్రముఖ ఇంజనీర్ రోశయ్య నేతృత్వంలోని నిపుణుల కమిటీ నిర్ణయాల మేరకు నిర్మాణాలు జరిగాయని తెలియజేశారు. ఎన్నికల సమయంలోనూ డెల్టా ఆధుకీరణ విషయంలో అవకతవకలు జరిగాయని దుష్ప్రచారం చేశారనీ. అలాంటప్పుడు అధికారంలోకి వచ్చి 18 నెలలుగా ఎలాంటి విచారణ జరిపించారని ప్రశ్నించారు. దమ్ముంటే. చేతనైతే సీబీఐ విచారణ జరిపించాలని సవాల్ చేశారు. ఆధునీకరణలో నిర్మాణాలు తాము చెప్పినట్లు జరగవనీ. నిపుణుల కమిటీ నిర్ణయం ప్రకారమే నిర్మాణాలు జరుగుతాయన్నారు. ఒకవేళ నిర్మాణాల్లో లోటుపాట్లు ఉన్నాయని భావించినప్పుడు అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతుంటే మీరు ఏం చేశారని ప్రశ్నించారు. లోటుపాట్లు సవరిస్తూ నిర్మాణాల విషయంలో ఏమైనా ప్రతిపాదనలు చేశారా అని ప్రశ్నించారు. ఆధునీకరణ పనులు సబ్ కాంట్రాక్టు చేసిన రోజున లోటుపాట్లు ఉన్నట్లు తెలియలేదా అని నిలదీశారు. ఎన్నికలప్పుడు ఆధునీకరణ పనుల్లో అక్రమాలు జరిగాయనే మాటలు చెప్పి మమ్మల్ని ఓడించారనీ. అయినా ఓడిపోయినందుకు తాము బాధ లేదని మండలి తెలిపారు. ఎదురుమొండి దీవుల్లో రహదారి నిర్మాణ విషయమై తానేదో కృష్ణా అభయారణ్య చట్టాన్ని పెట్టించినట్టు ఎమ్మెల్యే తనపై విమర్శలు చేయడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. కృష్ణా అభయారణ్యం యాక్ట్ ఎప్పుడు పెట్టారో ముందు తెలుసుకోవాలనీ.అది తెలియని ప్రజాప్రతినిధులు ఉండటం దురదృష్టకరమన్నారు. చట్టాలను అతిక్రమించి చింతమనేని ప్రభాకర్ రహదారి వేయించగలిగితే ఇక్కడ నేను వేయలేదని గతంలో తనపై విమర్శలు చేశారనీ.. అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే ఇప్పుడు చింతమనేని ప్రభాకర్ లా ఎమ్మెల్యే రహదారి ఎందుకు వేయించలేకపోయారు అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో చట్టాలను యథేచ్ఛగా అతిక్రమిస్తున్నారనీ. అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయనీ. కోర్టుకు వెళితే అధికారులకు ఇబ్బందులు తప్పవన్నారు. ఈ విషయం ఎప్పుడూ కలెక్టర్ కు లేఖలు రాస్తూనే ఉన్నా ఆయన స్పందన శూన్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆత్మపరిశీలన చేసుకుని తన ఫిర్యాదులపై విచారణ నిర్వహించాలన్నారు. ఆధారాలు లేకుండా తాను ఏం మాట్లాడటం లేదనీ. ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్ దే అన్నారు. కోడూరు తాసిల్దార్ చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు పాల్పడుతున్నారనీ.వాటికి సంబంధించిన అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయన్నారు. అలాంటి అధికారులపై ఏనాటికైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అధికారులపై విమర్శలు వచేస్తున్నానని అంటున్నారనీ. నియోజకవర్గంలో ఏ అధికారి గురించీ తాను మాట్లాడటం లేదనీ కేవలం కోడూరు తహశీల్దార్ గురించే తాను మాట్లాడుతున్నానని చెప్పారు. కంచే చేను మేసిన చందాన అధికారులు ఉంటే చూస్తూ ఊరుకోవాలా అని ఆయన ప్రశ్నించారు. భారతదేశంలో కృష్ణాజిల్లా కలెక్టర్ ఉత్తమ కలెక్టర్ అని చెబుతున్నారనీ. కొందరు చట్టాలను అతిక్రమిస్తున్నా స్పందించకుండా చట్టాలను కాపాడలేని కలెక్టర్ గా కూడ భారతదేశ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలి తనయుడు మండలి రాజా. కోడూరు మండల టిడిపి జెడ్పిటిసి అభ్యర్థి బండే శ్రీనివాసరావు. బడే భవన్నారాయణ. బడే వీరబాబు. చింతల రమేష్. తదితరులు పాల్గొన్నారు.





## లివర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు పూర్వవిద్యార్థులు చేయూత



కార్యంపూడి ప్రజాపాలన : స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన పూర్వవిద్యార్థులు (1996–97) అందరూ కలసి కారంపూడి కి చెందిన ఆవుల. నీలావతి అనే నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ ప్రసవం తర్వాత “”లివర్ ప్రాబ్లెమ్ “”తో బాధపడుతున్న మహిళ కు (1996–97)పూర్వవిద్యార్థిని విద్యార్థులు అందరూ కలసి 36000/–ల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు షేక్. మోదింసా, షేక్. ఆరిఫ్, సి హెచ్. వీరేంద్ర, సత్యనారాయణ, పూర్ణచంద్రరావు, షేక్. అబ్దుల్ ఖయ్యుమ్, కొల్లి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ఆ పేద మహిళకు డబ్బును అందజేశారు.


## ప్రతి అడుగు మా అమ్మాయి తోనే...



దాచేపల్లి, ప్రజాపాలన : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం దగ్గర రూమ్ టు రీడ్ ట్రస్ట్ మండల సామాన్యవ కర్త కుమారి ఆధ్వర్యంలో ప్రతి అడుగు మా అమ్మాయితోనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రంలో వైస్సార్సీపీ మాజీ ప్రసిడెంట్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్ మహిళలకు పెద్దపీట వేశారని, ప్రతి విషయాలలో మహిళలలు ముందుండాలని అన్నారు. ఎంపీడీఓ మహాలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు 50శాతం రిజర్వేషన్ ఉందని దీని ఉపయోగించుకొని మహిళలలు అభివృధి చెండాలన్నారు. సచివాలయాలలో సగం మంది మహిళలే ఉన్నారన్నారు. ఈపిఓఆర్డి నాగెండ్ల రత్నం మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలలు ముందుం డాలి అని ఉన్నారు. ప్రతి మహిళా తనకు తానుగా సమాజంలో మార్పున కు ప్రతి అడుగు ముందుకు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ సీ సంతోషమ్మ, అంగానవాడి టీచర్స్, మహిళలు తదితరుకు పాల్గొన్నారు.

## రైతుల బ్యాంకు ఖాతాల్లోకి సు బాబుల బకాయిలు

### శాసన సభ్యుడు డాక్టర్.మొండితోక.జగన్ మోహన్



నందిగామ నవంబర్ 30 ప్రజాపాలన : శాసన సభ్యుడు డాక్టర్.మొండితోక.జగన్ మోహన్ రావు కృషితో ఏళ్ల నాటి సుబాబుల రైతుల బకాయిలకు మోక్షం కలిగింది.ఎస్.పి.యం.కంపెనీ చెల్లించాల్సిన బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసేలా 2 నెలల క్రితం ప్రభు త్వం ఉత్తర్వులు జారీచేసింది.పదేపదే ప్రభుత్వం దృ ష్టికి తీసుకువెళ్లి బకాయిల విడుదలకుఎమ్మెల్యే కృ షిచేసినారురైతులకు కాగిత పరిశ్రమ చెల్లించాల్సిన రూ. 2.37 కోట్లను ప్రభుత్వం రెండు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుందిగత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిన బకాయిలు అం దక రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే సమస్యను ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన ప్రభుత్వం ద్వారా రైతులకు బకాయిలు చెల్లించే విధం గా నిర్ణయం తీసుకున్నారు ,మరో రెండు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బకాయిల డబ్బులు జమ కానుండటంతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## వైఎస్ఆర్ చేయుతఅవగాహనా కార్యక్రమం



కంచికచర్ల నవంబర్30 (ప్రజాపాలన) : వైఎస్ఆర్ క్రాం తి పథకం డి ఆర్ డి ఎ వారి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చేయుత కార్యక్రమంలో భాగంగా కంచికచర్ల మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షు రాలు శ్రీమతి పేరం జ్యోతి అధ్యక్షతన బ్యాంకు అధి కారులు, మరియు వివిధ కంపెనీల ఆఫీసరుల సమ క్షంలో వైఎస్సార్ చేయుత 51 మంది లబ్దిదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల సమాఖ్య అధ్యక్షురాలు పే రం జ్యోతి మాట్లాడుతూ వైయస్ఆర్ చేయుత లో భా గంగా 51 మంది లబ్దిదారులు కిరాణా దుకాణం ఏ ర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మహిళలు సాధ్యమైనం త వరకు తమ కాళ్ళపై తాము నిలబడాలనే ఉద్దేశం తో వైఎస్ఆర్ చేయుత తీసుకురావడం జరిగిందని, మహిళలు రాజాకీయంగా ఆర్థికంగా సామాజికంగా ముందు ఉండాలనే ఉద్దేశంతో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించారాని, మగవారితో సమానంగా మహిళలు రానించలనే ధృడ సంకల్పంతో వైయస్ జ గన్మోహన్ రెడ్డి పాలన సాగుతోందని పి.జ్యోతి తెలి పారు.ప్రతి మహిళ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షే మ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగు తుందని అందులో భాగంగా ఎన్నో పథకాలు ప్రవేశపె ట్టారని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చే సుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో 1. హెచ్ యు ఎల్ కంపెనీ నుండి యస్. బాలకృష్ణ సేల్స్ ఆఫీ సర్, రిలయన్స్ కంపెనీ నుండి డి. నాగేశ్వరరావు, సే ల్స్ ఆఫీసర్ రిలయన్స్ జియో నుంచి జి.వెంకన్న సే ల్స్ ఆఫీసర్ఐటిసి కంపెనీ నుండి యస్ విజేయ్ సేల్స్ మేనేజర్ ప్రతినిధులుగా హాజరై వ్యాపార సమయం లో ముఖ్యం గా సరుకులు కోనుగోలు అమ్మకాలు స మయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెలుకువలు గురించి వారు వివరించడం జరిగింది. కిరాణా దుకా ణం వారిని రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్న, ఈ కార్య క్రమంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వి. శ్రీని వాసరావు పాల్గొని లోన్ మంజూరు చేయడం మరి యు రీపేమెంట్ గురించి వివరంగా లబ్దిదారులకు వివ రించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సమా ఖ్య అధ్యక్షురాలు శ్రీమతి పేరం జ్యోతి, కోశాధికారి శ్రీ మతి ముత్యాల రోజా రమణి, ఎపియం కె. శోభన్ బాబు, సిసిలు బిక్షాలు స్రవంతి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జనసైనికులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలి



కారంపూడి ప్రజాపాలన : జనసేన పార్టీ నాయకుల మరియు కార్యకర్తల ఆత్మీయ సమావేశం కారంపూడి పట్టణంలోని స్థానిక జీవిఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల జనసేన పార్టీ సభ్యులు నాయకులు పాల్గొని రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ఏ విధంగా కృషి చేయాలి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలి రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ఈ విధంగా కష్టపడాలి అనే అంశాలపై చర్చించినట్లు మండల మరియు పట్టణ జనసేన నాయకులు తెలిపారు ఏది ఏమైనా పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం అవుతుందని తప్పకుండా రానున్న ఎలక్షన్ లో జనసేన పార్టీ విజయకేతనం ఎగురవేస్తోందని ప్రజల కష్టాల్లో ఉన్నపుడు వారికి అండగా ఉండి వారికి మనోదర్యం కల్పించాలి అని ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో కటకం అంకారావు కేసనపల్లి కృష్ణ బాబు ఎస్ ఎం కె నాయుడు బత్తుల గురుమూర్తి బరంకల బద్రి నాగేంద్రబాబు షేక్ లాల్ జానీ నన్నేసా ఒప్పిచర్ల జానీ మెకానిక్ జానీ చందు పట్టణ మరియు జనసేన నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రవాణామంత్రి పేర్ని నానిపై హత్యాయత్నంను ఖండిస్తున్నాం

### రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోన్2 అ ధ్యక్షులు యం రాజుబాబు



విజయవాడ నవంబర్30 ప్రజాపాలన : రాష్ట్ర రవాణా సమాచార మంత్రి పేర్ని నాని పై జరిగిన హత్యాయ త్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, సామాన్యుడిలా అందరితో కలిసిపోయే మనస్తత్వం కలిగిన శాంత స్వ భావని వివాద రహితుడని రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోన్2 అధ్యక్షుడు యం రాజుబాబు అన్నా రు.మంత్రి నానిపై జరిగిన ఘటనను ఖండిస్తూనామ న్ని ప్రజాస్వామ్య వ్యవస్థలో హింసకు తావులేదని ఒక రిని మరొకరు చంపుకోవడం మనేది రాక్షసత్వం అవు తుందని, మంత్రి నాని వంటి సౌమ్యునిపై దాడికి పా ల్పడటం అరాచకతత్వం అవుతుందని, తన తల్లిని కోల్పోయిన బాధలో ఉంటే ఆయనపై హత్యాయత్నం కు పాల్పడటం దారుణమన్నారు. అటువంటి దుర్మార్గానికి పాల్పడిన ఎంతటివారినైనా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాల పథకాలలో భాగంగా డ్రైవర్ లకు ఆర్థిక సహాయం అందించే వాహనమిత్ర పథకంలో గాని,మహిళా ప్ర యాణికులకు రక్షణగా నిలిచే అభయ ప్రాజెక్టు అమలులో గాని రవాణాశాఖ తరుపున అందించడంలో పేర్ని నాని పూర్తి విశ్వాసంతో పనిచేస్తున్నారన్నారు. రవాణాశాఖ ఉద్యోగుల పక్షాన సమస్యలపై మంత్రి నాని దృష్టికి తీసుకెళ్లినప్పుడు నేను ఉన్నాను అనే భరోసా కల్పించిన వ్యక్తని, సమస్యల పరిష్కారానికి నేనేం చేయాలి అని అడిగేటువంటి గొప్ప వ్యక్తని అటువంటి వారిపై దాడికి పాల్పడటం బాధాకరమ న్నా రు. మంత్రి నాని పై జరిగిన హత్యాయత్నం ఘటనపై పూర్తి సమగ్ర విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



చీరాల ప్రజాపాలన : స్థానిక బోస్ నగర్ లో మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం బోస్ నగర్ కు చెందిన మందలపు శివలక్ష్మి (29) ని భర్త మల్లేశ్వర రావే హత్య చేసి ఉంటాడని స్థానికుల కథనంగా ఉందన్నారు. మద్యానికి బానిసై భార్యని మద్యానికి డబ్బులు అడుగగా ఆమె లేవని జవాబు ఇవ్వగా అతను కోపంతో కొట్టడం జరిగింది.వెంటనే మృతురాలి బంధువులు వైద్యశాలకు తీసుకువెళ్లగా మరణించిందని చెప్పారు.హత్యకేసుగా నమోదు చేసుకుని విచారణ చేస్తున్నామన్నారు పోలీసులు. భర్త మల్లేశ్వరరావు పరారీలో ఉన్నాడు.అతనికోసం వెతుకుతున్నాము.కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నాము చీరాల వన్ టౌన్ సిఐ అంబటి రాజమోహన్ తెలిపారు.



# ప్రజాపాలన

**సంపాదకీయం**

**మంగళవారం 01, డిసెంబర్ 2020**


## విభజన రేఖ రాజకీయాలు...

జాతీయోద్యమ నేతలందరూ భారత జాతిని ఏకతాటి మీదకు తెచ్చి దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టారు. నాడు వారు వేసిన సెక్యులర్ ప్రజాస్వామిక బావజాలవే స్వాతంత్ర్యానంతరం దేశాన్ని ఐక్యంగా నడిపించగలిగింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడి దేశం అభివృద్ధి వైపు అడుగులు వేయడం మొదలయ్యింది. అడపాదడపా కొన్ని సంఘటనలు జరిగినా 73సంవత్సరాలుగా భారతజాతి తమ ఐక్యతను చాటుతూ వచ్చింది. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామిక, లౌకికదేశంగా పేరు తెచ్చుకుంది. మన రాజ్యాంగం కూడా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా గుర్తింపు తెచ్చుకుంది. దేశం అనాదిగా భిన్నత్వంలో ఏకత్వంగా ముందుగు సాగుతోంది అంటే.. ప్రజలలో బలంగా నెలకొని ఉన్న లౌకిక, ప్రజాస్వామిక భావాలే కారణం. అయితే నేడు ఆ భిన్నత్వంలో ఏకత్వానికీ, ప్రజాస్వామ్య విలువలకూ, రాజ్యాంగ నియామకాలకూ ప్రమాదం తలపెట్టే మతతత్వ శక్తుల ప్రయత్నాలు ఇప్పుడు వేగం పుంజుకున్నాయి. ఈ శక్తులు నాటి నుంచి నేటి వరకు అనేక సందర్భాలలో తమ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. రామమందిరం పేరుతో దేశ వ్యాపితంగా రథయాత్ర చేశారు. ఆ ప్రయత్నం కొంత వరకు ఫలించిందనే చెప్పాలి. ప్రజల్లో భావోద్వేక్రాలు పెంచగలిగారు. అయితే ఆ బావోద్రేకాలు దేశానికి ప్రమాదం అని గుర్తించి ప్రజలు అప్రమత్తమయ్యారు. ఇందుకు నాడు వామపక్షాలు, ప్రజాస్వామిక శక్తులు దేశంలో బలంగా ఉండటమే కారణం. అలాగే కాంగ్రెస్‌తో పాటు లౌకికవాద ప్రాంతీయ పార్టీలు కూడా బలంగా ఉన్నాయి. దీంతో మతతత్వ శక్తులకు చెక్ పడ్డది. ఇది గుర్తించిన సంఘ్?పరివార్ సెక్యులర్ డెమొక్రాటిక్ భావజాలాన్ని దెబ్బ కొట్టకుండా మనం ముందుకు పోలేమని గుర్తించింది. భావోద్రేకాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య బలమైన విభజన రేఖ గీయాలని భావించింది. అందుకు తగ్గట్టుగా ఎజండాను రూపొందించింది. దానిని మొదలు గుజరాత్‌లో అమలు చేసే బాధ్యతలను మోడీ, షాలకు అప్పగించింది. దాని ఫలితమే గోద్రా సంఘటన. ఆ సంఘటనతో వారు ఆశించిన ఫలితాలు వచ్చాయని భావించారు. ఈ ఫార్ములానే దేశ వ్యాపితంగా అమలు చేయాలని నిర్ణయించుకుంది. ఆ బాధ్యతను గుజరాత్‌లో విజయవంతంగా అమలు చేసిన మోడీ, షాల ధ్వయానికి అప్పగించింది. దానికి తగ్గట్టుగా దేశ ప్రధాని అభ్యర్థిగా మోడీనీ, జాతీయ బీజేపీ అధ్యక్షుడిగా అమిత్ షాను ప్రమోట్ చేసింది. వీరి సారథ్యంలో కేంద్రంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది. మోడీ -షాల ద్వయం తమ సంఘ్?పరివార్ ఎజండాను అమలు చేసే పనికి శ్రీకారం చుట్టారు. నెహ్రు, గాంధీల సెక్యులర్ ప్రభావాన్ని ఒక వైపు తగ్గిస్తూనే మరో వైపు యువకులలో భావోద్రేకాలను పెంచే విధంగా రోడ్ మ్యాప్ తాయారు చేసారు. దీనికి సోషల్ మీడియాను వేదికగా చేసుకున్నారు. దేశ వ్యాప్తంగా గోవులను వధశాలకు తరలిస్తున్నా రంటూ బహిరంగంగా మూక దాడులకు పూనుకున్నారు. ఆ దృశ్యాలను చిత్రీకరించి సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లారు. తద్వారా యువకులలో భావోద్రేకాలను పెంచే చర్యకు పూనుకున్నారు. అంతే కాదు నెహ్రూ, గాంధీల సెక్యులర్ భావాలపై దాడి పెంచారు. ఈ దాడి గాంధీ దేశ ద్రోహి, గాడ్సే దేశ భక్తుడు అని చెప్పే వరకూ వెళ్లింది. అంతే కాదు నెహ్రూను అభిమానించి చివరి వరకు ఆయనతోనే ఉండటమే కాకుండా తాను చనిపోయే ముందు తన శిష్యులకు కూడా నెహ్రూను విడవకండి అని చెప్పిన వల్లభాయి పటేల్‌ను రాజకీయంగా తమ సొంతం చేసుకునేందుకు పథకం రచించారు. తద్వారా భారత స్వాతంత్ర్యద్యమంలో తమకు భాగస్వామ్యంలేని లోటును పూడ్చుకోవాలని పన్నాగాలుప న్నారు. అందుకు 597 అడుగుల ఎత్తైన పటేల్ విగ్రహాన్ని గుజరాత్‌లో ఏర్పాటు చేసారు. తద్వారా పటేల్‌ను నెహ్రూకు వ్యతిరేకంగా నిలిపేందుకు ప్రయత్నించారు. దీనిని బట్టి చూస్తుంటే సంఘ్‌పరివార్ ఎంత పకడ్బందీగా తన రోడ్‌మ్యాప్‌ను అమలు చేస్తుందో అర్థం అవుతుంది. ఒక వైపు ఆర్‌ఎస్‌ఎస్ ఇచ్చిన ఎజండాను అమలు చేస్తూనే మరో వైపు కాంగ్రెస్‌తో పాటు ప్రాంతీయ పార్టీలను బలహీన పరిచే చర్యకు మోడీ, షాలు పూనుకున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో వారిని తోసి తాము అధికారంలోకి వచ్చే ప్లాన్ అమలు చేస్తూపోతున్నారు. పార్లమెంట్‌లో చట్టాల ద్వారా రాష్ట్రాలకున్న అధికారాలకు కత్తెరవేస్తూ పరోక్షంగా ప్రాంతీయ పార్టీలను బలహీన పరిచేందు కు పూనుకుంటున్నారు. ఇలా బహు రూపంలో తమ ప్లాన్‌ను అమలు చేస్తున్నారు. 370 ఆర్టికల్ రద్దు, తలాక్ బిల్లు, రామమందిర్ నిర్మాణం, పుల్వామా దాడి, చైనా పాకిస్థాన్ దాడులు ఇలా అన్నిటినీ తమకు అనుకూలంగా మలచుకుంటూ జాతీయభావం పేరుతో యువకులలో పరోక్షంగా తమ భావజాలాన్ని నింపే ప్రయత్నం సంఘ్?పరివార్ చేస్తున్నది. తమ రోడ్‌మ్యాప్‌ను దేశంలో విజయవంతంగా అమలు చేసుకునేందుకు వామపక్ష, ప్రజస్వామిక శక్తులు బలహీనపడడం వారికి బాగా కలిసివచ్చింది. కేంద్రంలో రెండోసారి భారీ మెజార్టీతో అధికారంలోకి రావడంతో వారిలో విశ్వాసం మరింత పెరిగింది. తాము ఏమి చేసినా ప్రజలు ఆమోదిస్తారనే భావనకు వెళ్లారు. నల్లధనం తెస్తామని తేకపోయినా, సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వకపోయినా, పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ, లాక్‌డౌన్‌లతో దేశ ఆర్థిక పరిస్థితి బాంగ్లాదేశ్ కన్నా దిగజారినా ప్రజలు వాటిని పట్టించో కోవడం లేదనే భావనలో ఉన్నారు. పరిస్థితులు చూస్తుంటే వారు ఎంత పెద్ద ఎత్తున భావోద్రేకాలను పెంచగలిగితే అంత లాభమనే నిర్ణయానికి వచ్చినట్టు కనపడుతున్నది. తాజాగా గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రుల దగ్గర నుంచి రాష్ట్ర నాయకులు దాకా అందరూ మాట్లాడుతున్న మాటలు చూస్తుంటే ప్రజల మధ్య బలమైన విభజన తెచ్చేందుకు వారు ప్రయత్నిస్తున్నట్టు అర్థం అవుతున్నది. 2014 నుంచి దేశంలో తమ ఎజెండాను గోప్యంగా అమలు చేస్తూ వచ్చిన మోడీ షాల ద్వయం 2020 వచ్చే సరికి బహిరంగంగా అమలు చేయడం మొదలు పెట్టినట్టు కనపడు తున్నది. ఇది దేశానికి, హైదరాబాద్‌కు ప్రమాదం. విద్వేషాలు పెచ్చురిల్లితే మారణ హొమం జరుగుతుంది. ఇటీవల ఢిల్లీలో ఏమి జరిగిందో చూసాం. గతంలో హైదరాబద్‌లో జరిగిన అల్లర్లు, కర్ఫ్యూల చేదు అనుభవం ఉండనే ఉన్నది. ప్రాణ నష్టం ఆస్తి నష్టం తప్పా భావోద్రేకాలతో సాధించేది ఏమీలేదు. పైగా అభివృద్ధి కుంటు పడుతుంది. ఉపాధి అవకాశాలు తగ్గుతాయి. పేద, మధ్య తరగతి వర్గాల జీవన విధానం దెబ్బతింటుంది. వారి బతుకులు దుర్భరం అవుతాయి. వ్యాపారాలు దెబ్బతింటాయి. ఈ అనుభవమూ హైదరాబాద్‌కు ఉంది. మళ్లీ అలాంటి పరిస్థితులను కోరుకుందామా..? స్వార్థ రాజకీయాల కోసం ప్రజల మధ్య విద్వేషాలను, విషాన్ని చిమ్మి ప్రజల మధ్య చీలికలు తెచ్చి ఓట్లు దండుకునే రాజకీయాలను సమర్థించి నష్టపోదామా..? ఆలోచించండి.

## కార్పొరేట్లకు బ్యాంకింగ్ ద్వారాలు తెరవొద్దు



'బ్యాంకింగ్ రిజిస్ట్రేషన్ చట్టం-1949'ని సవరించడం ద్వారా బడా కార్పొరేట్లు, పారిశ్రామిక సంస్థలు స్వంతంగా బ్యాంకులను కలిగి వుండేందుకు అనుమతించాలని భారత రిజర్వ్ బ్యాంక్ అంతర్గత వర్కింగ్ గ్రూపు (ఐడబ్ల్యుజి) ప్రతిపాదించింది. రూ.50 వేల కోట్లు, అంతకు పైగా ఆస్తి వున్న (కార్పొరేట్ సంస్థల అదుపులో వున్న వాటితో సహా) పెద్ద బ్యాంకింగ్ యేతర ఆర్థిక కంపెనీలకు (ఎన్‌బిఎఫ్‌సిఎస్) దశాబ్ద కాలం పైగా ట్రాక్ రికార్డు వుంటే వాటికవి బ్యాంకులుగా మారడానికి అనుమతించాలన్నది మరో ప్రతిపాదన. బడా వాణిజ్య సంస్థలకు బ్యాంకింగ్ రంగ ద్వారాలు తెరవాలన్నది మోడీ ప్రభుత్వ ఉద్దేశ్యంగా వుందని ఈ సిఫార్సులు సూచిస్తున్నాయి. ఈ ప్రమాదకరమైన ప్రతిపాదనలు ఆర్థిక వ్యవస్థకు హాని చేస్తాయి. ప్రజల పొదుపు మొత్తాలను ముప్పులో పడేస్తాయి. ఈ చర్యలే గనుక తీసుకుంటే, ఇక అంబానీలు, అదానీలు నేరుగా బ్యాంకులను ప్రారంభించడానికి దరఖాస్తు చేసుకోవచ్చు. కార్పొరేట్లు ఇప్పటికే నిర్వహిస్తున్న ఎన్‌బిఎఫ్‌సిలను బ్యాంకులుగా మార్చుకోవచ్చు. అలాగే టాటాలు, ఆదిత్య బిర్లా గ్రూపు, బజాజ్ గ్రూపులకు చెందిన ప్రస్తుతమున్న ఎన్‌బిఎఫ్‌సిలు బ్యాంకులుగా మారిపోవచ్చు. కార్పొరేట్లు, పారిశ్రామిక సంస్థలు నిర్వహించే బ్యాంకులు డిపాజిటర్ల పొదుపు మొత్తాలను సంబంధిత లేదా అంతర సంబంధమైన సంస్థలకు మళ్లించడానికి అవకాశం వుంటుంది. ఆర్థిక రంగంలో ప్రస్తుతమున్న నిబంధనలు, నియంత్రణలను పరిగణన లోకి తీసుకున్నట్లైతే బ్యాంకుల ప్రమోటర్లు చాలా సులభంగా మార్గదర్శకాలను తప్పించుకోవడానికి అవకాశం వుంటుంది. అలాగే, తమ స్వంత ఆర్థికేతర వ్యాపార ప్రయోజనాలకు మూల వనరులను సమకూర్చడానికి లొసుగులను ఉపయోగించుకుంటారు. కార్పొరేట్ సంస్థలు నిర్వహించే బ్యాంకులు మరింతగా నైతిక విపత్తులను ఆహ్వానిస్తాయి. మొత్తంగా రుణ కేటాయింపులను పక్కకు మళ్ళిస్తాయి. రైతులు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు రుణాలు అందకుండా వుండేలా చూస్తారని పేర్కొంది. ఆర్థిక, పారిశ్రామిక సంస్థలకు చెందిన బడా కంపెనీలు తమకు ఇష్టమైన షరతులు, నిబంధనల ప్రాతిపదికగా రుణాలు పొందడానికి అవకాశం వుంటుంది.బడా వ్యాపార సంస్థలు, బ్యాంకుల మధ్య అపవిత్రమైన పొత్తును విచ్ఛిన్నం చేయడమే 1969లో బ్యాంకుల జాతీయాకరణ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. ఈ అపవిత్రమైన పొత్తు వల్ల రుణ కేటాయింపులు తీవ్రంగా పక్క దారి పట్టడం, వ్యవసాయం, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వంటి ప్రధాన రంగాలను పక్కకు నెట్టడం, తద్వారా ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు కుంచించుకుపోవడం జరిగింది. దారిద్ర్య నిర్మూలనకు ఇది ప్రధాన అడ్డంకిగా వుందని నిరూపించబడింది. బ్యాంకుల జాతీయాకరణకు ముందున్న రోజుల్లో, యునైటెడ్ కమిర్షియల్ బ్యాంక్ బిర్లా సంస్థలకు అనుకూలంగా వ్యవహరించేది. ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ థాపర్ కంపెనీలకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టాటా సంస్థలకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనివర్సల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు సాహూ-జైన్ గ్రూపు అధీనంలో వుండేవి. మోడీ ప్రభుత్వ హయాంలో, చాలా వ్యాపార రంగాలు ఆర్థిక సామ్రాజ్యాన్ని నియంత్రిస్తున్నాయి. ఆశ్రిత పక్షపాతం పరిఢవిల్లుతోంది. కార్పొరేట్ సంస్థలు బ్యాంకులను నియంత్రించడానికి అనుమతించడం ప్రగతి నిరోధక, ప్రమాదకరమైన చర్యగా వుంది. ఇది, పెట్టుబడులు ఒకే చోట కేంద్రీకృతం అయ్యేందుకు, అసమానతలు పెచ్చరిల్లేందుకు దారి తీస్తుంది. ప్రైవేటు బ్యాంకులకు లైసెన్సులిచ్చే కొత్త తరం 1993లో ప్రారంభమైంది. కానీ, 2013లో మాత్రమే అంటే యుపిఎ ప్రభుత్వ హయాం లోనే, ఆర్థికేతర కార్పొరేట్ సంస్థలకు కూడా అర్హత వుండేలా బ్యాంకింగ్ లైసెన్సులకు దరఖాస్తు చేసే ఆర్‌బిఐ మార్గదర్శకాలు మారాయి. ఈ సంస్థల ప్రవేశాన్ని అనుమతించినపుడు అవి కొన్ని నిబంధనలకు లొంగి వుండాల్సి వుంది. అంటే ఈ సంస్థల ఆర్థికేతర వ్యాపార కార్యకలాపాల నుండి ఆర్థిక లేదా బ్యాంకింగ్ కార్యకలాపాలను వేరు చేసి చూపడానికి ఒక మార్గంగా నిర్వహణలో లేని ఫైనాన్షియల్ హోల్డింగ్ కంపెనీ ద్వారా పని చేయడం వంటి నిబంధనలకు తలొగ్గాల్సి వుంది. అయితే, ఈ మార్గదర్శకాలు వున్నప్పటికీ, ఇప్పటి వరకు జారీ చేసిన 14 లైసెన్సుల్లో ఏ ఒక్కటీ కార్పొరేట్‌కు ఇవ్వలేదు. 2013 తర్వాత జారీ చేసిన రెండు లైసెన్సులు ఐడిఎఫ్‌సి, బంధన్ బ్యాంక్‌లకు ఇచ్చారు. ఇవి ఆర్థిక సంస్థలు. ఆర్థికేతర కార్పొరేట్లు కావు. 1993 నుండి లైసెన్స్ ఇచ్చిన ప్రైవేటు రంగ బ్యాంకుల కొత్త తరం రికార్డు ఏమంత స్ఫూర్తిదాయకంగా లేదు. ఇప్పుడు కేవలం 9 మాత్రమే మనుగడలో వున్నాయి. వాటిలో కొన్ని గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్, ఎస్ బ్యాంక్ వంటివి భయానకమైన వైఫల్యాలను చవిచూశాయి. ఎస్ బ్యాంక్ ప్రమోటర్లు అయితే అవినీతి, మనీ లాండరింగ్ వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. జాతీయాకరణ చెందిన బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) పెరుగుతుండడంతో 2015 తర్వాత మాత్రమే ప్రైవేటు బ్యాంకులు తమ వాటా అడ్వాన్సులను పెంచుకుంటున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రధానంగా మౌలిక సదుపాయాల రంగంలో కొన్ని ఇష్టపడే కార్పొరేట్లకే అతిగా ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఈ ఎన్‌పిఎ లు బాగా పెరిగాయి. బ్యాంకుల నిర్వహణలో కార్పొరేట్ల ప్రమేయం వుండరాదంటూ బ్యాంకుల జాతీయాకరణ చేపట్టినప్పటి నుండి అనుసరిస్తూ వచ్చిన ముందు జాగ్రత్త చర్యను రద్దు చేసే క్రమం 2013 మార్గదర్శకాలతో ప్రారంభమైంది. అయితే ఐడబ్ల్యుజి నివేదిక దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లింది. పైగా బ్యాంకుల నిర్వహణకు కార్పొరేట్లకు, పారిశ్రామిక సంస్థలకు ఒక హేతుబద్ధతను కల్పించింది. "ఆ సంస్థలు ముఖ్యమైన పెట్టుబడి వనరుగా వుండగలవు. వాటి అనుభవాన్ని ఉపయోగించగలవు. బ్యాంకింగ్ రంగానికి నిర్వహణా నైపుణ్యం, వ్యూహాత్మక దిశను ఇవ్వగలవు." అని ఐడబ్ల్యుజి నివేదిక పేర్కొంది. అంతర్గత వర్కింగ్ గ్రూపు ఈ వైఖరి తీసుకోవడం వింతగా వుంది. ఈ రంగంలో నిపుణులైన దాదాపు పది మందిని ఈ విషయమై సంప్రదించారు. ఒకరు మినహా మిగిలిన వారందరూ బ్యాంకులకు బడా కార్పొరేట్లు, పారిశ్రామిక సంస్థలను అనుమతించడాన్ని వ్యతిరేకించారు. దీంతో, ఐడబ్ల్యుజి ప్రతిపాదనలు ప్రభుత్వానివేననే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆర్థిక రంగ నిపుణులు, మాజీ బ్యాంకర్లు, ఆర్థికవేత్తలు పలువురి నుండి ఆర్‌బిఐ ప్రతిపాదనలకు తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్, మాజీ డిప్యూటీ గవర్నర్ విరాల్ ఆచార్యలు ఇద్దరూ ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించారు. మరింత ఎక్కువగా ఆర్థిక, రాజకీయ శక్తి ఒకచోటే కేంద్రీకృతమయ్యే ప్రమాదం వుందని రాజన్ దీనిపై వ్యాఖ్యానించారు. ఆశ్రిత పెట్టుబడిదారీవాదం దీన్ని ప్రేరేపిస్తుందంటూ భయాందోళనలు వ్యక్తం చేశారు. ప్రైవేటు రంగ బ్యాంకింగ్‌ను సమర్థించిన వీరిరువురు దీన్ని వ్యతిరేకించడం ఇక్కడ గమనార్హం. ఆర్థిక రంగ ప్రైవేటీకరణను మోడీ ప్రభుత్వం విపరీతంగా ప్రయత్నిస్తోంది. ఇందుకు గాను, పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా, కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించడం ద్వారా మొత్తంగా ప్రభుత్వ బ్యాంకింగ్ రంగాన్ని బలహీన పరిచేందుకు పావులు కదుపుతోంది. విఫలమైన లక్ష్మీ విలాస్ బ్యాంకును విదేశీ బ్యాంక్ అయిన డిబిఎస్ స్వాధీనం చేసుకునేందుకు ఆర్‌బిఐ అనుమతించిందంటే ఇదే అర్థం. కొన్ని బలహీనమైన ప్రభుత్వ రంగ బ్యాంకులను కార్పొరేట్ నియంత్రణలో వున్న ప్రైవేటు బ్యాంకుకు అప్పగించే సమయం రావచ్చు కూడా. స్వంతంగా బ్యాంకులను కలిగి వుండేందుకు, నిర్వహించేందుకు కార్పొరేట్లను, పారిశ్రామిక సంస్థలను అనుమతించడం ద్వారా ప్రభుత్వ బ్యాంకింగ్ రంగాన్ని ధ్వంసం చేయడానికి మోడీ ప్రభుత్వాన్ని ఎంత మాత్రమూ అనుమతించరాదు.

## అభివృద్ధికి పట్టం కట్టండి!

భారత రాజకీయాలలో కాలక్రమేణా అనేక మార్పులు జరిగాయి. ప్రాంతీయ ఎజెండాలతో రీజనల్ పార్టీలు ఏర్పడ్డాయి. మరోవైపు మతం ప్రాతిపదికన రాజకీయాలు చేసే పార్టీల బలం పెరుగుతూ వస్తున్నది. ఈ మార్పు దేనికి సంకేతం. దేశ పురోభివృద్ధికి దోహదపడే పరిణామమా లేక అభివృద్ధికి ఆటంకం కలిగించే మార్పుగా చూడాలా అనే దానిపై చర్చ జరగాలి. బ్రిటిష్ వారు మన దేశాన్ని తమ వలస దేశంగా మార్చుకొని వందల సంవత్సరాలు పాలించారు. మనది భిన్నమతాల, కులాల భాషల దేశం. బ్రిటిష్ వారు రాక పూర్వం మన దేశంలో వివిధ సంస్థానాలు ఉండేవి. ఆయా సంస్థానాధీశుల ఏలుబడిలో ఆయా ప్రాంతాలు ఉండేవి. వర్తకం పేరుతో వచ్చిన ఈస్టిండియా కంపెనీ ఆ తరువాత కాలంలో విభజించు పాలించు సిద్ధాంతాన్ని అమలు చేసి దేశాన్ని తమ గుపిట్లో పెట్టుకున్నారు.ఇక్కడ ఉండే కుల, మత ప్రాంత విభేదాలను సంస్థానాధీశుల మధ్య తరచు జరిగే యుద్ధాలను అడ్డంపెట్టుకొని యావత్ దేశాన్ని తమ స్వాధీనంలోకి తెచ్చుకోగలిగారు. వారి పాలనలో ప్రజలు అనేక అవమానాలకు, అన్యాయానికి అణచివేతకు గురికావడమే కాకుండా దోపిడీకి గురి అయ్యారు. వీరి ఆగడాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతృత్వంలో గాంధీ సారథ్యంలో భగత్ సింగ్ అల్లూరి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిట్టిగాంగ్ వీరులు గదర్ వీరులు ఇలా అనేక మంది యువకులు పోరాడి తమ ప్రాణాలను బలిదానం చేశారు. కులాలు, మతాలు, ప్రాంతాలను పక్కన పెట్టి దేశ ప్రజలు గాంధీ నాయకత్వంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నడుం బిగించారు.

గాంధీ నెహ్రూ, లాల్ బహుదూర్ శాస్త్రి, పటేల్ ఇలా జాతీయోద్యమ నేతలందరూ భారత జాతిని ఏకతాటి మీదకు తెచ్చి దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారు. నాడు వారు వేసిన సెక్యులర్ ప్రజాస్వామిక భావజాలమే స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని ఐక్యంగా నడిపించగలిగింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడి దేశం అభివృద్ధి వైపు అడుగులు వేయడం మొదలయ్యింది. అడపాదడపా కొన్ని సంఘటనలు జరిగినా 73 సంవత్సరాలుగా భారత జాతి తమ ఐక్యతను చాటుతూ వచ్చింది. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామిక,లౌకిక దేశంగా భారతదేశం పేరు తెచ్చుకుంది. మన రాజ్యాంగం కూడా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా గుర్తింపు తెచ్చుకుంది. భిన్నత్వంలో ఏకత్వంగా ముందుగు సాగుతుంది అంటే.. ప్రజలలో బలంగా నెలకొని ఉన్న లౌకిక, ప్రజాస్వామిక భావాలే కారణం. అయితే కాలక్రమంలో దేశంలో ప్రాంతీయ అసమానతలను నెలకొన్నాయి. దీంతో ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించి వారి నేతృత్వంలో ఉద్యమాలు జరగాయి. కొత్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అనేక స్టేట్స్ లలో రీజనల్ పార్టీలు అధికారంలోకి వచ్చాయి. జాతీయోద్యమ కాలంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు మాత్రమే బలంగా ఉన్నారు. జనసంఘ్ ప్రభావం కూడా ఉంది. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త గాడ్సే జాతిపిత గాంధీని హత్య చేయడంతో పరోక్షంగా మత విద్వేషానికి బీజం పడ్డట్లు అయ్యింది. గాంధీ వైఖరి కారణంగానే పాకిస్థాన్ ఏర్పడింది అనే వాదన తెర మీదకు తెచ్చి విద్వేషాన్ని రగిలించే ప్రయత్నం చేశారు. కానీ నాడు ప్రజలు దానిని స్వీకరించలేదు. ఇందుకు గాంధీ, నెహ్రూలు వేసిన లౌకిక ప్రజాస్వామిక పునాదులు బలంగా ఉండడమే కారణం.

నాటి నుండి నేటి వరకు అనేక సందర్భాలలో మతతత్వ శక్తులు అనేక ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. రామ మందిరం పేరుతో దేశ వ్యాపితంగా రథ యాత్ర చేశారు. ఆ ప్రయత్నం కొంత వరకు ఫలించిందనే చెప్పాలి. ప్రజల్లో భావోద్రేకాలు పెంచగలిగారు. అయితే ఆ భావోద్రేకాలు దేశానికి ప్రమాదం అని గుర్తించి ప్రజలు అప్రమత్తమయ్యారు. ప్రజల జాగృతితో పాటు నాడు వామపక్షాలు, ప్రజాస్వామిక శక్తులు దేశంలో బలంగా ఉండడం కూడా కారణం. అలాగే కాంగ్రెస్‌తో పాటు లౌకికవాద రీజనల్ పార్టీలు కూడా బలంగా ఉన్నాయి. దీంతో మతతత్వ శక్తులకు చెక్ పడ్డది.దేశ ప్రజల చైతన్యాన్ని గుర్తించిన సంఘ్ పరివార్ సెక్యులర్ డెమొక్రాటిక్ భావజాలాన్ని దెబ్బ కొట్టకుండా మనం ముందుకు పోలేమని గుర్తించింది. భావోద్రేకాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య బలమైన విభజన రేఖ గీయాలని భావించింది. అందుకు తగ్గట్టుగా ఎజండాను రూపొందించింది. దానిని మొదలు గుజరాత్‌లో అమ లు చేసే బాధ్యతలను మోడీ, షాలకు అప్పగించింది. దాని ఫలితమే గోద్రా సంఘటన. ఆ సంఘటనతో వారు ఆశించిన ఫలితాలు వచ్చాయని భావించారు. ఈ ఫార్ములానే దేశ వ్యాపితంగా అమలు చేయాలని నిర్ణయించుకుంది. ఆ బాధ్యతను గుజరాత్‌లో విజయవంతంగా అమలు చేసిన మోడీ, షాల ద్వయానికి అప్పగించింది. దానికి తగ్గట్టుగా దేశ ప్రధాని అభ్యర్థిగా మోడీని జాతీయ బిజెపి అధ్యక్షుడిగా అమిత్ షా ను ప్రమోట్ చేసింది. వీరి సారథ్యంలో కేంద్రంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది. మోడీ -షాల ద్వయం తమ సంఘ్ పరివార్ ఎజండాను అమలు చేసే పనికి శ్రీకారం చుట్టారు. నెహ్రూ, గాంధీల సెక్యులర్ ప్రభావాన్ని ఒక వైపు తగ్గిస్తూనే మరో వైపు యువకులలో భావోద్రేకాలను పెంచే విధంగా రోడ్ మ్యాప్ తయారు చేశారు. దీనికి సోషల్ మీడియాను వేదికగా చేసుకున్నారు. దేశ వ్యాప్తంగా గోవులను వధ శాలకు తరలిస్తున్నారంటూ బహిరంగంగా మూక దాడులకు పూనుకున్నారు. ఆ దృశ్యాలను చిత్రీకరించి సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లారు. తద్వారా యువకులలో భావోద్రేకాలను పెంచే చర్యకు పూనుకున్నారు.

అంతే కాదు నెహ్రూ, గాంధీల సెక్యులర్ భావాలపై ఎటాకింగ్ పెంచారు. గాంధీ దేశ ద్రోహి, గాడ్సే దేశ భక్తుడు అని చెప్పే ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. అందుకు వారి సొంత పార్టీ ఎంపిలు నాయకులచే ప్రకటనలు ఇప్పిస్తున్నారు. అంతే కాదు నెహ్రూను అభిమానించి చివరి వరకు ఆయనతోనే ఉండడమే కాకుండా తాను చనిపోయే ముందు తన శిష్యులకు కూడా నెహ్రూ ను విడవకండి అని చెప్పిన వల్లభాయి పటేల్ ను రాజకీయంగా తమ సొంతం చేసుకునేందుకు పథకం రచించారు. అందుకు 597 అడుగుల ఎత్తైన పటేల్ విగ్రహాన్నిగుజరాత్‌లో ఏర్పాటు చేసారు. తద్వారా పటేల్‌ను నెహ్రూకు వ్యతిరేకంగా నిలిపేందుకు ప్రయత్నించారు. దీనిని బట్టి చూస్తుంటే సంఘ్ పరివార్ ఎంత పకడ్బందీగా తన రోడ్ మ్యాప్‌ను అమలు చేస్తుందో అర్థం అవుతుంది. ఒక వైపు ఆర్‌ఎస్‌ఎస్ ఇచ్చిన ఎజండాను అమలు చేస్తూనే మరో వైపు కాంగ్రెస్‌తో పాటు రీజనల్ పార్టీలను బలహీన పరిచే చర్యకు మోడీ, షాలు పూనుకున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో వారిని తోసి తాము అధికారంలోకి వచ్చే ప్లాన్ అమలు చేస్తూ పోతున్నారు. పార్లమెంట్‌లో చట్టాల ద్వారా రాష్ట్రాలకున్న అధికారాలకు కత్తెర వేస్తూ పరోక్షంగా ప్రాంతీయ పార్టీలను బలహీన పరిచేందుకు పూనుకుంటున్నారు. ఇలా బహు రూపంలో తమ ప్లాన్‌ను అములు చేస్తున్నారు. 370 ఆర్టికల్ రద్దు, తలాక్ బిల్లు, రామ మందిర్ నిర్మాణం, పుల్వామా దాడి, చైనా, పాకిస్థాన్ దాడులు ఇలా అన్నిటిని తమకు అనుకూలంగా మలచుకుంటూ జాతీయ భావం పేరుతో యువకులలో పరోక్షంగా తమ భావజాలాన్ని నింపే ప్రయత్నం సంఘ్ పరివార్ చేస్తుంది. తమ రోడ్ మ్యాప్‌ను దేశంలో విజయవంతంగా అమలు చేసుకునేందుకు కాంగ్రెస్, వామపక్ష, ప్రజస్వామిక శక్తులు బలహీనపడడం వారికి కలిసి వచ్చింది. కేంద్రంలో రెండో సారి భారీ మెజార్టీతో అధికారంలోకి రావడంతో వారిలో విశ్వాసం మరింత పెరిగింది.

తాము ఏమి చేసిన ప్రజలు ఆమోదిస్తారనే భావనకు వెళ్లారు. నల్లధనం తెస్తామని తేకపోయినా, సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వకపోయినా, పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి, లాక్‌డౌన్‌లతో దేశ ఆర్థిక పరిస్థితి బంగ్లాదేశ్ కన్నా దిగజారినా ప్రజలు ఎవరు వాటిని పట్టించుకోవడం లేదనే భావనలో ఉన్నారు. మనం ఎంత పెద్ద ఎత్తున భావోద్రేకాలను పెంచ గలిగితే అంత మనకు లాభమనే నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది. తాజాగా గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రుల దగ్గర నుండి రాష్ట్ర నాయకులు దాకా అందరూ మాట్లాడుతున్న మాటలు చూస్తుంటే ప్రజల మధ్య బలమైన విభజన తెచ్చేందుకు వారు ప్రయత్నిస్తున్నట్లు అర్థం అవుతుంది. 2014 నుండి దేశంలో తమ ఎజెండాను ను గోప్యంగా అమలు చేస్తూ వచ్చిన మోడీ షాల ద్వయం 2020 వచ్చే సరికి బహిరంగంగా అమలు చేయడం మొదలు పెట్టినట్లు కనపడుతుంది. ఇది దేశానికి, హైదరాబాద్‌కు ప్రమాదం. విద్వేషాలు పెచ్చురిల్లితే మారణ హోమం జరుగుతుంది. ఇటీవల ఢిల్లీలో ఏమి జరిగిందో చూశాం. గతంలో హైదరాబాద్‌లో జరిగిన అల్లర్లు, కర్ఫ్యూల చేదు అనుభవం ఉండనే ఉంది. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం తప్పా భావోద్రేకాలతో సాధించేది ఏమిలేదు. పైగా అభివృద్ధి కుంటుపడుతుంది. ఉపాధి అవకాశాలు తగ్గుతాయి. పేద, మధ్య తరగతి వర్గాల జీవన విధానం దెబ్బతింటుంది. వారి బతుకులు దుర్భరం అవుతాయి. వ్యాపారాలు దెబ్బతింటాయి. ఈ అనుభవం హైదరాబాద్‌కు ఉంది. మళ్లీ అలాంటి పరిస్థితులను కోరుకుందామా?. స్వార్థ రాజకీయాల కోసం ప్రజల మధ్య విద్వేషాలను, విషాన్ని చిమ్మి శవాల మీద పేలాలు ఏరుకునట్లు ప్రజల మధ్య చీలికలు తెచ్చి ఓట్లు దండుకునే రాజకీయాలను సమర్థించి నష్టపోదామా?.. ఆలోచించండి? ఇలాంటి రాజకీయ శక్తులను ప్రజలు చెక్ పెట్టాలి. వారిని దగ్గరకు రానివ్వకూడదు. వారిని రానిస్తే మనకే నష్టం. వారికి ఓట్లు, సీట్లు, అధికారం దక్కుతుంది. మనకి నిత్యం ఘర్షణలు మిగులుతాయి. అందుకే విజ్ఞులైన హైదరాబాద్ ప్రజలు ఆలోచించి జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో ఓటు వేయాలి.

## మంత్రి రాజశేఖర్‌ను కలిసిన వేణుబాబు




విశాఖపట్నం (ప్రజాపాలన) : సోమవారం 87వార్డ్ స్టీల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి నాయకుడు మంత్రి రాజశేఖర్ ని 87 వార్డ్ వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రగడ వేణుబాబు మరియు ఐ ఎన్ టీ యు సి నాయకులు మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. రానున్న ఎలక్షన్ లో ఐ ఎన్ టీ యు సి ని బలోపేతం చేసి విజయపదం వైపు నడిపించాలి అని రాజశేఖర్ గారు 87వార్డ్ ఐ ఎన్ టీ యు సి నాయకులకు చెప్పినారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిలుగా ప్లాంట్ ఐ ఎన్ టీ యు సి లీడర్ మంత్రి రాజశేఖర్ సేవలను 87వార్డ్ ఐ ఎన్ టీ యు సి నాయకులు కొనియాడారు..87వార్డ్ లో ఐ ఎన్ టీ యు సి సేవలు మంచి శుభ పరిణామమని మరిన్ని విస్తృత సేవలు ప్రజలకు అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు,ప్రగడ శ్రీనివాసరావు, సుబ్బయ్య, సాగి సీత రామరాజు, కే వి నారాయణ, శంకర్రావు ప్రగడ గోవిందా రాజులు, పారిపెల్లి పాపారావు, అప్పుడు, ఈశ్వకర్రావు, పూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగౌరీశంకర స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి పనులకు శ్రీకారం

### 10న ఫ్లోరింగ్ పనులకు మంత్రి కొడాలి నాని శంఖుస్థాపన



గుడివాడ, నవంబర్ 30 (ప్రజాపాలన) : గుడివాడ పట్టణంలోని గౌరీశంకరపురంలో వేంచేసి ఉన్న శ్రీగౌరీశంకర స్వామి దేవస్థానం(చిన్నశివాలయం)లో భక్తుల సౌకర్యార్థం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా ఈ నెల 10వ తేదీ ఉదయం 7.39గంటలకు దేవస్థానంలోని ఫ్లోరింగ్ పనులకు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) శంఖుస్థాపన, భూమిపూజ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్, సభ్యులు మూడెడ్ల ఉమా, బాలకృష్ణ, ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు తదితరులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నానిని స్వామివారి శేషవస్త్రం, పవిత్రంతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో ఎంతో చరిత్ర కల్గిన పురాతన దేవాలయాలు ఉన్నాయన్నారు. ఈ దేవాలయాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్ణయించామన్నారు. ఇప్పటికే దేవాదాయశాఖ అధికారులు, ఆలయాల ధర్మకర్తల మండలి సభ్యులతో సమావేశమయ్యామన్నారు. ఈ సందర్భంగా పురాతన దేవాలయాలన్నింటిలో భక్తుల సౌకర్యార్థం కల్పించాల్సిన వసతులపై దృష్టిసారించామన్నారు. స్థానిక బంటుమిల్లి రోడ్డులోని శ్రీగంగా పార్వతీ సమేత శ్రీభీమేశ్వర స్వామి దేవస్థానం(పెద్ద శివాలయం)లో రూ.2.25కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుండి సీజీఎఫ్ నిధుల మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. భక్తుల నుండి కూడా విరాళాలను సేకరిస్తున్నామన్నారు. అలాగే దేవస్థానంలో మరమ్మతు పనులను కూడా పూర్తి చేస్తామన్నారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలోనూ దాదాపు రూ.50లక్షల వ్యయంతో కాలక్షేప మండపం నిర్మాణానికి కృషి జరుగుతోందన్నారు. అంతేగాక కాకర్లవీధిలోని శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఇదిలా ఉండగా శ్రీగౌరీశంకర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లూ చేయాలని ధర్మకర్తల మండలి, ఆలయ అధికారులను ఆదేశించామన్నారు. పాడైపోయిన ఫ్లోరింగ్‌ను తిరిగి నిర్మించేందుకు రూ.10లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. కోవిడ్ పరిస్థితులను దృష్ట్యా ఆలయాల్లో భక్తులు భౌతికదూరం పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శానిటైజర్, మంచినీటిని కూడా అందుబాటులో ఉంచాలని ఆలయ కమిటీలకు సూచించారు. భక్తులు కూడా మాస్క్‌లు ధరించి ఆలయాల్లో పూజలు జరుపుకోవాలని కోరారు. కార్తీకమాసంలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని శివాలయాల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులను మంత్రి కొడాలి నాని ఆదేశించారు.

## హరికృష్ణ చిత్రపటం బహుకరణ



గుడివాడ, నవంబర్ 30 (ప్రజాపాలన) : రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)కు ఆయన ఎంతగానో ఇష్టపడే నందమూరి హరికృష్ణ చిత్రపటాన్ని గుంటూరు జిల్లాకు చెందిన అభిమానులు బహుకరించారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని టీ సాయిమహేష్, దుగ్గినేని సురేష్, ఉదయశంకర్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో జరిగే వైఎస్సార్ కాంగ్రెస్, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో మంత్రి కొడాలి నాని ఫ్యాన్స్ తరపున పాల్గొని విజయవంతం చేస్తున్నామన్నారు. జిల్లాలో ఏ కార్యక్రమాన్ని నిర్వహించినా మంత్రి కొడాలి నానిని ప్రత్యేకంగా ఆహ్వానిస్తుంటామన్నారు. తామంతా మంత్రి కొడాలి నానిని ఎంతగానో అభిమానిస్తుంటామన్నారు. మంత్రి కొడాలి నానికి ఆయన అమితంగా ఇష్టపడే నందమూరి హరికృష్ణ చిత్రపటాన్ని బహుకరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా మంత్రి కొడాలి నాని ఫ్యాన్స్ మరింత బలోపేతం చేస్తామని వారు తెలిపారు.

## ఎన్నికలకు మంత్రి కొడాలి నాని ప్యానల్ సిద్ధం

### నేడు ఎన్నికల నోటీస్‌ను జారీ చేయనున్న ఆర్డీవో శ్రీనుకుమార్

### డిసెంబర్ 5న పోలింగ్, అదే రోజు ఫలితాల ప్రకటన

గుడివాడ, నవంబర్ 30 (ప్రజాపాలన) : గుడివాడ పట్టణానికి తలమానికంగా నిలిచే ఎన్టీఆర్ స్టేడియానికి మూడేళ్ళకోసారి జరిగే ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నికలకు ఈసారి రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) కొత్త ప్యానల్‌ను సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించే స్టేడియం కమిటీకి కార్యదర్శి హోదాలో ఉన్న గుడివాడ ఆర్డీవో జీ శ్రీనుకుమార్ ఎన్నికల అధికారిగా ఉన్నారు. ట్రెజరర్‌గా గుడివాడ మండల తహసీల్దార్ శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉండగా ఎగ్జిక్యూటివ్ కమిటీకి జరిగే ఎన్నికల్లో వైస్‌చైర్మన్, జాయింట్ సెక్రటరీ పదవులతో పాటు 12మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎన్నికవుతారు. ఇప్పటికే మంత్రి కొడాలి నాని 14మందితో ప్యానల్‌ను సిద్ధం చేసుకుని ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 1వ తేదీన ఎన్నికల నోటీస్‌ను ఎన్నికల అధికారి శ్రీనుకుమార్ జారీ చేయనున్నారు. 4వ తేదీన నామినేషన్ పత్రాలను అందుబాటులో ఉంచుతారు. 5వ తేదీ ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు స్టేడియం మీటింగ్ హాల్లో నామినేషన్లను దాఖలు చేయవచ్చు. మధ్యాహ్నం 12గంటల నుండి 2గంటల వరకు స్క్రూటినీ జరుగుతుంది. మధ్యాహ్నం 1గంట నుండి 2గంటల లోపు నామినేషన్లను విత్‌డ్రా చేసుకోవచ్చు. 2.45గంటల నుండి 3.45గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 4గంటలకు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. 4.45గంటలకు ఎన్నికైన ఎగ్జిక్యూటివ్ కమిటీని అధికారికంగా ప్రకటిస్తారు. కాగా స్టేడియం నిర్మాణానికి 1984 మార్చి 25న శంఖుస్థాపన జరిగింది. 2005వ సంవత్సరం నుండి స్టేడియానికి ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నికలు జరుగుతూ వస్తున్నాయి. తొలి కమిటీకి వైస్‌చైర్మన్ దివంగత బొప్పన బాపినీడుప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా దివంగత డాక్టర్ పొట్లూరి గంగాధరరావులు 2009వరకు పనిచేశారు. 2009-12 ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఉపాధ్యక్షుడిగా దివంగత కఠారి శ్రీనివాసరావు, కొద్ది కాలానికి గొర్ల శ్రీదేవి, సంయుక్త కార్యదర్శిగా పొట్లూరి శ్రీమన్నారాయణలు వ్యవహరించారు.

# పలనాటి ఉత్సవాలకు శ్రీకారం

### పోతురాజుకు పాడిగం కట్టిన పీఠాధిపతి పిడుగు. తరుణ్ చెన్నకేశవ అయ్యగారు



కారంపూడి ప్రజాపాలన : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పల్నాటి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యగారు వంశపార్యంపరంగా వస్తున్నా ఆచారంలో భాగంగా ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి నాడు వీరాచారవంతులతో కలిసి వీర్ల దేవాలయంలోని పోతురాజు స్వామి వారికి 101 కోళ్లతో పాడిగాం కట్టి వీరులను పితాదిపతి మరియు ఆచారవంతులు స్మరించుకుంటూ ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఎంతో ఘనంగా ఈ కార్యక్రమం జరిగింది. కార్తీక పౌర్ణమి నుండి పలనాటి ఉత్సవాలకు శ్రీకారం చుట్టి కార్తీక అమావాస్య రోజున కారంపూడి వీర్లదేవాలయం లో ఉత్సవాలను ప్రారంభిస్తారు ఈ ఉత్సవాలు 5 రోజుల పాటు జరుగుతాయి మొదిటిరోజు రచగావు, తరువాత రాయబారం, మందపోరు, కోడిపోరు, కల్లిపాడు పేర్లతో ఈ ఉత్సవాలను ఎంతో ఘనంగా చేపడతారు అలనాడు పలనాటి యుద్ధ సమయంలో యుద్దానికి నంది పలికిన కార్తీక పౌర్ణమి గా చరిత్ర చెపుతుంది కార్తీక అమావాస్య రోజునే పలనాడులోని కారంపూడి వీరాచారా ఉత్సవాలు ఎందుకు ప్రారంభిస్తారు అంతే పల్నాటి యుద్ధం కార్తీక అమావాస్య నుండి 5 రోజుల పాటు జరిగింది అని చరిత్ర చెపుతుంది అందుకే వీరులను స్మరించుకుంటూ చేసే ఉత్సవాలు భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ లో గల గుంటూరు జిల్లా ఒకప్పటి కార్యమపూడి నేటి కారంపూడి లో ఈ ఉత్సవాలు జరుగుతాయి మచర్ల, గురజాల రాజ్యాలలో మాచర్ల రాజ్యానికి మంత్రిగా బ్రహ్మనాయుడు, గురజాల రాజ్యానికి మంత్రిగా నాయకురాలు నాగమ్మలు వ్యవరించారని చరిత్ర చెపుతుంది రెండు రాజ్యాలలో దాయాదుల మధ్య పోరే ఈ పలనాటి యుద్ధం ఒక విధంగా చెప్పాలి అంతే మహాభారతన్ని తలపించేదే పలనాటి యుద్ధంగా చెప్పవచ్చు ఈ యుద్ధం పౌరుషాల పురిటిగడ్డ పల్నాటి సీమ నాటి కార్యమపూడి నేటి కారంపూడి లో నాగులేరు





వద్దున కురుక్షేత్రం జరిగింది అని ఈ పలనాటి చరిత్ర ను ఆంధ్ర కురుక్షేత్రంగా ప్రసిద్ధి కెక్కిన పలనాటి యుద్ధం తెలుగు చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం ఈ ప్రాంతంలో వల్లవులు నివసించేవారు అందువలనే ఒకప్పటి పలవనాడు ని నేడు పలనాడు గా పిలువ బడుతుంది పోతురాజు కు పాడిగాం కట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని ముందుగా ఆచారవంతులు వీరుల కొణతాలతో వీర్ల దేవాలయం వద్ద నుండి ఆచారవంతులు గ్రామంలో గ్రామఉత్సవం జరిపారు ఈ సందర్భంగా నరసింహస్వామి ని కూడా గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తూ మొదటగా చెన్నకేశవ దేవాలయానికి వెళ్లి పూజలు నిర్వహించి అక్కడినుండి గ్రామ దేవత అయినా అంకాలమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని మేళతాళాలతో పీఠాధిపతి నివాసానికి చేరుకొని అక్కడ నుండి అయ్యగారిని వెంట పెట్టుకొని వీరుల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణం కార్తీక దీపాలతో అలంకరణగా మారింది అనంతరం ఆచారవంతులు పూజారులు అయ్యవారితో కలిసి పోతురాజు కు పాడిగాం కట్టారు ఈ కార్యక్రమం అర్ధరాత్రి అయినప్పటికీ ఎంతో ఘనంగా జరిగింది. ఇదిఇలా ఉండగా కార్తీక పౌర్ణమి నుండి మొదలై కార్తీక అమావాస్య రోజు గుంటూరు జిల్లా కారంపూడి వీరాచారా ఉత్సవాలు ప్రారంభమవుతాయి అని పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యగారు తెలిపారు కరోనా నేపథ్యంలో కోవిడ్ నిబంధనలు పాటించి ఈ ఉత్సవాలను జరపటం జరుగుతుంది అని అయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆచారవంతులు, గుడి పూజారులు, పీఠాధిపతి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## వంద రోజుల మహిళా మార్చ్ బ్రోచర్ విడుదల



అమరావతి (ప్రజాపాలన) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం 'వంద రోజుల మహిళా మార్చ్ బ్రోచర్'ను విడుదల చేశారు. 'నవరత్నాలు, ప్రభుత్వ పథకాల అమలు, దశలవారీ మద్యపాన నిషేధం, దిశ యాప్, ఇతర చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్లపై ...మార్చి 8 వరకు వందరోజుల కార్యాచరణ' నిర్వహించనున్నారు. వంద రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కాలేజీ విద్యార్థినులకు రక్షణ టీంలు, సైబర్ నేరాలపై మహిళా కమిషన్ అవగాహన సదస్సులు నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి తానేటి వనిత, డీజీపీ గౌతం సవాంగ్, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, ఏపీఐఐసీ ఛైర్ పర్సన్ ఆర్కే రోజా, వ్యవసాయశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్య, మహిళా, శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ ఆర్ అనురాధ, మహిళా కమిషన్ డైరెక్టర్ ఆర్ సుయజ్ పాల్గొన్నారు.

## ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అచ్చెన్నాయుడు



అమరావతి (ప్రజాపాలన) : ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడిని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. ఈ సందర్భంగా అచ్చెన్నా యుడు మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రభుత్వం తీరు సరిగా లేదని తెలిపారు. ప్రజాసమస్యలపై టీడీపీ పోరాడుతుందన్నారు. సీఎం జగన్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. రైతులు సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ ఘోరంగా విఫలం అయిందన్నారు.

## మంత్రి పేర్ని నాని ఇంటి వద్ద భద్రత పెంపు



కృష్ణా జిల్లా (ప్రజాపాలన) : మంత్రి పేర్ని నానిపై హత్యాయత్నం చేసిన నిందితుడు నాగేశ్వరరావుపై సెక్షన్ 307 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ వకుల్ జిందాల్ పర్యవేక్షణలో 4 బృందాలు కేసును దర్యాప్తు చేస్తున్నాయి. ఘటన అనంతరం మంత్రి పేర్నినాని ఇంటి వద్ద భద్రతను పెంచారు. స్కానర్లు, మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేశారు. మంత్రిని కలవడానికి వచ్చే ప్రతి ఒక్కరినీ భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు బడుగు నాగేశ్వరరావు. హత్యారాజకీయాలకు తెరలేపారు. మంత్రి పేర్ని నానిపై హత్యాయత్నం ఘటనను ఖండించాల్సిందిపోయి గుమ్మడికాయల దొంగ మాదిరిగా కొల్లు రవీంద్ర మాట్లాడుతున్నారని మచిలీపట్నం వైస్సార్‌సీపీ అధ్యక్షుడు సలార్ దాదా అన్నారు. 'దాడి చేసిన వ్యక్తి భవన నిర్మాణ కార్మికుడని, నేను అక్రోశంతో ఉన్నానని, పేర్ని నానిని చంపేస్తున్నానని మీకు చెప్పి వచ్చాడా..?ప్రశాంతమైన మచిలీపట్నంలో హత్యా రాజకీయాలకు కొల్లు రవీంద్ర తెర లేపాడు' అంటూ ఫైర్ అయ్యారు. మంత్రి పేర్ని నాని గారిపై జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అర్బన్ బ్యాంక్ చైర్మన్ బొర్రా విఠల్ అన్నారు. మోకా భాస్కరరావు మాదిరి మట్టు పెట్టాలని చూశారు. కొల్లు రవీంద్ర ప్రెస్ మీట్‌ను సుమోటోగా తీసుకుని విచారించాలని డిమాండ్ చేశారు. కొల్లు రవీంద్ర హత్యా రాజకీయాలను బందరు ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు తిరస్కరిస్తే 18 నెలల్లో ఎన్నో అరాచకాలకు పాల్పడ్డారని మాజీ కౌన్సిలర్ మేకల సుబ్బన్న తెలిపారు. పోలీసుల విచారణ పూర్తి కాకుండానే ఉనికిని కాపాడుకునేందుకు ప్రెస్ మీట్ పెట్టి ఖండించడం వెనుక అంతర్యమేమిటీ..?బందరును అల్లకల్లోలం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.

## దాతలులారా సహాయం చేయండి



రాజుపాలెం ప్రజా పాలన : సత్తెనపల్లి నియోజకవర్గం రాజు పాలెం మండలంలోని అనుపాలెం గ్రామంలో స్థాపించినటువంటి మదర్ ఫాదర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజు లియక్సిడెంట్ అయి నడవలేక పోతున్న నాగెల్ల వర్ష అనే అమ్మాయిని పండ్లు తీసుకుని వెళ్లి కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండే షన్ చైర్మన్ వేముల ధనుంజయ గోపి మాట్లాడుతూ రాజుపాలెం మండలం చౌటపాపాయపాలెం గ్రామం కి చెందినా నాగెల్ల మరియాదాసు మరియు దసమా అనే దంపతులకు నాగెల్ల వర్ష అనే అమ్మాయి ఉంది ఆ పాపకు 2019 అక్టోబర్ సంవత్సరం లో యక్సిడెంట్ ఆయ్యి కోమాలోకి వెళ్లిది అలా రెండు నెలలు హాస్పిటల్ లో ఉంచి ట్రీట్మెంట్ చేపించారు. ఆ తరువాత బ్రెయిన్ కి దెబ్బతగలడం వలనా ఒక్క పక్కన కాళ్ళు మరియు చేయి పనిచేయడం లేదు అలా హాస్పిటల్లో ట్రీట్మెంట్ కి ఇచ్చినా మందులు వాడుతు వచ్చారు. లొక్డౌన్ కారణంగా హాస్పిటల్ కి వేళ్లి మందులు తీసుకొ లేని పరిస్థితిలో మందులను వారి సొంత డబ్బులతో కొనవలసి వచ్చింది. ఆ పాపాను చూసుకోడానికి ప్రత్యేకంగా ఒక్క మనిషి కూడా ఉండవలసి వస్తుందటం వలనా ఇప్పుడూ ఆర్ధికంగా చాలా ఇబ్బందులు పడుతూ మందులు కూడా వాడటం లేదు. ఈ తరుణంలో ఎవరూ అయినా దాతలు ఉంటే డబ్బులు పరంగా కాకుండా ఆ పాపకు ప్రతి నెల కూడా మందులకు మరియు ఆ పాపా నడిచే విధంగా ప్రయత్నం చేయాలి అన్ని దాతలను కోరుకుంటున్నాను. ఈ యొక్క కార్యక్రమం లో ఫౌండేషన్ వాలంటీర్స్ రోసిబాబు మనోహార్ రవీంద్ర మరియు సత్యంనారాయణ పాల్గొన్నారు.

## నేడు వీరాపురంలో మాజీ ఎమ్మెల్యే 'యరపతినేని' పర్యటన



పిడుగురాళ్ల, నవంబరు 30 ప్రజాపాలన: మండలంలోని వీరాపురం గ్రామంలో డిసెంబరు 1వ తేదీ మంగళవారం గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పర్యటించనున్నట్లు పార్టీ నాయకులు సోమవారం తెలియజేశారు. ఇటీవల కురిసిన నివర్ తుఫాన్ కారణంగా గ్రామంలో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించేందుకు మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గ్రామాన్ని సందర్శించనున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. నష్టపోయిన రైతులను పరామర్శించి అనంతరం గ్రామస్తులతో మాట్లాడతారని నాయకులు తెలియజేశారు. కావున ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పార్టీ మండల అధ్యక్షులు సాంబశివరావు తెలిపారు.

# ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ఆదేశాలిచ్చాం. రంగు మారిన ధాన్యంతో పాటు మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం. ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తాం. 2020 ఖరీఫ్ నుంచి బీమా బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంది. మార్చి, ఏప్రిల్ నెలల్లోనే ఖరీఫ్ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి బీమా చెల్లింపు. పంటల ఉచిత బీమా కోసం ప్రభుత్వం రూ.1,030 కోట్లు చెల్లించింది?' అని తెలిపారు.

### సీబీఎన్ అంటే.. కరోనాకు భయపడే నాయుడు

నివర్ తుపాన్‌తో నష్టపోయిన రైతులను ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు పరామర్శించలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పంట నష్టంపై సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కరోనాకు భయపడి చంద్రబాబు హైదరాబాద్‌లో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో మాత్రం ఎల్లో మీడియా కవరేజ్ కోసం డ్రామాలు ఆడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. సీబీఎన్ అంటే కరోనాకు భయపడే నాయుడు అని విమర్శించారు. సభలో చంద్రబాబు ఎందుకు రెచ్చిపోయారో అర్థం కావడం లేదని అన్నారు. తాను అయిదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నా ఏనాడూ పోడియం వద్దకు రాలేదని గుర్తు చేశారు. అనంతరం చంద్రబాబు ప్రవర్తనను ఖండిస్తూ ఆయన వ్యవహారశైలిపై రూల్ 77 ప్రకారం.. చర్యలు తీసుకోవాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు.ఆ తర్వాత సభా సమావేశాలను స్పీకర్ తమ్మినేని సీతారాం మంగళవారానికి వాయిదా వేశారు. శాసన మండలి సమావేశాలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. అంతకు ముందు మండలిలో తుపాను నష్టంపై జరిగిన చర్చ సందర్భంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేసిన టీడీపీ ఎమ్మెల్సీలకు గతంలో చంద్రబాబు నాయుడి 'మనసులో మాట' పుస్తకంలోని వ్యాఖ్యలు ఇబ్బంది పెట్టాయి. రైతాంగం పట్ల, వ్యవసాయం పట్ల తమకు ప్రేమ వున్నట్లు మాట్లాడిన టీడీపీ ఎమ్మెల్సీలకు తమ నాయకుడు చంద్రబాబు గతంలో చేసిన వ్యాఖ్యలు ఇరుకున పెట్టాయి. తుపాను నష్టం విషయంలో రైతులను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ టీడీపీ ఎమ్మెల్సీ బిటీ నాయుడు చేసిన ఆరోపణలపై మంత్రులు బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాద్‌లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. సభా కార్యక్రమాలకు అంతరాయం కలగించిన టీడీపీ సభ్యులను స్పీకర్ అసెంబ్లీ నుంచి ఒకరోజు పాటు సస్పెండ్ చేశారు. చంద్రబాబుతో పాటు టీడీపీ ఎమ్మెల్యేలు, బాల వీరాంజనేయులు, నిమ్మల రామానాయుడు, సాంబశివరావు, ఆదిరెడ్డి భవాని, గద్దె రామ్మోహన్, మంతెన రామరాజు, అచ్చెన్నాయుడు, బీ అశోక్, పయ్యావుల కేశవ్, వెలగపూడి రామకృష్ణ బాబు, బుచ?చ్చయ్య చౌదరి, జోగేశ్వరరావు, సత్యప్రసాద్ సస్పెండ్ అయ్యారు. సభ నుంచి బైటకు వచ్చి అసెంబ్లీ ప్రధాన ద్వారం ముందు చంద్రబాబు, టీడీపీ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు.

### ఆవేశంతో ఊగిపోయిన చంద్రబాబు

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు సభలో ఆవేశంతో ఊగిపోయారు. అధికార పక్షంవైపు వేలు చూపిస్తూ వాగ్యుద్ధానికి దిగారు. టీడీపీ సభ్యులు అరుపులు, కేకలతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. నిమ్మల రామానాయుడికి మాట్లాడే అవకాశం ఇచ్చినా వినియోగించుకోకుండా టీడీపీ సభ్యులు గలాటా సృష్టించడంపై అధికార పార్టీ సభ్యులు మండిపడ్డారు. తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు సభను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

### టీడీపీ సభ్యుల రభస

వ్యవసాయరంగంపై చర్చ సందర్భంగా మంత్రి కన్నబాబు సభ ముందు పూర్తి వివరాలు ఉంచారు. మంత్రి ప్రసంగం ముగిసిన తర్వాత మాట్లాడేందుకు టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడికి స్పీకర్‌అవకాశం ఇచ్చారు. అయితే టీడీపీకే చెందిన పయ్యావుల కేశవ్.. రామానాయుడు మాట్లాడకుండా అడ్డుపడ్డారు. మీ పార్టీకి చెందిన సభ్యుడిని మాట్లాడకుండా అడ్డుకోవడం సబబు కాదని కేశవ్‌కు స్పీకర్‌నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. దీంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జోక్యం చేసుకుని వివరణ ఇచ్చారు. టీడీపీ సభ్యులు అవగాహన లేకండా మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. తర్వాత కూడా టీడీపీ సభ్యులు గందరగోళం సృష్టించారు.

### అసెంబ్లీ నుంచి టీడీపీ వాకౌట్

శాసనసభ నుంచి టీడీపీ సభ్యులు వాకౌట్ చేశారు. పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లుపై చర్చించకుండా ఆమోదించినందుకు నిరసనగా వారు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. వ్యవసాయం రంగంపై చర్చ కావాలని వాయిదా తీర్మానం ఇచ్చిన టీడీపీ.. అదే అంశంపై చర్చ జరుగుతుంటే వాకౌట్ చేయడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఇదే అంశంపై మంత్రి కన్నబాబు మాట్లాడుతూ.. టీడీపీకి అమరావతి రైతులే తప్ప మిగతా రైతులు కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. చంద్రబాబులా నటించడం తమ ముఖ్యమంత్రికి రాదని టీడీపీకి చురక అంటించారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ నెరవేరుస్తున్నారని చెప్పారు.

### పంచాయతీరాజ్ చట్టసవరణ బిల్లు ఆమోదం

బీఏసీ సమావేశం తర్వాత మధ్యాహ్నం 12 గంటల సమయంలో శాసనసభ సమావేశాలు తిరిగి ప్రారంభమయ్యాయి. పలు కీలక బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. పంచాయతీరాజ్ చట్టసవరణ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. దీనిపై విపక్ష టీడీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. బిల్లుపై మళ్లీ చర్చించాలని డిమాండ్ చేశారు. దీంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జోక్యం చేసుకుని వివరణ ఇచ్చారు. ఈ బిల్లుపై ఇంతకుముందే అసెంబ్లీ సమగ్ర చర్చ జరిగిందని, ఇక్కడ నుంచి శాసనమండలికి పంపించారని సీఎం తెలిపారు. వినూత్నమైన పద్ధతిలో పంచాయతీరాజ్ చట్టసవరణ బిల్లు తీసుకొచ్చామని వివరించారు. వ్యవస్థలో మార్పు తీసుకురావాలన్న ఆరాటంతో ఈ బిల్లు తెచ్చామన్నారు.

### లోకేష్‌కు కొడాలి నాని కౌంటర్

అసెంబ్లీ సమావేశాలు ఐదు రోజులు సరిపోకపోతే చంద్రబాబు, లోకేష్.. జూమ్ మీటింగ్ పెట్టుకోవాలని కొడాలి నాని అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై చర్చించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. మంత్రి పేర్ని నానిపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. 'మా భద్రత కన్నా ప్రజల భద్రతే మాకు ముఖ్యం. పేర్ని నాని ఎన్నడూ ప్రజల్లోనే, ప్రజల మనిషిగా తిరుగుతున్నార'ని మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు.

### పోతుల సునీత రాజీనామా ఆమోదం

ఎమ్మెల్సీ పోతుల సునీత రాజీనామాను మండలి ఛైర్మన్ షరీఫ్ ఆమోదించారు. శాసన మండలి సభ్యత్వానికి గత నెలలో సునీత తెలిపారు. రాజీనామా చేసి, లేఖను ఛైర్మన్‌కు పంపించారు. టీడీపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్లు ఆమె అప్పట్లో తెలిపారు. ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు విఫలం అయ్యారని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు మేలు చేస్తున్నారని, అందుకే ఆయనకు మద్దతు ఇస్తున్నట్లు సునీత చెప్పారు.

### ముగిసిన బీఏసీ సమావేశం

ఐదు రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. డిసెంబర్ 4 వరకు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో 19 బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. బీఏసీ సమావేశంలో 21 ఎజెండా అంశాలను ప్రతిపాదించిన వైఎస్ఆర్ సీపీ ప్రతిపాదించింది. 1. పోలవరం ప్రాజెక్ట్ పురోగతి, 2. గత ప్రభుత్వ తప్పిదాలు, 3. ఇళ్లపట్టాల పంపిణీ– ప్రతిపక్షాల కుట్ర, 4. టిడ్కో గృహాలు–వాస్తవాలు, 5. రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీ కరణ– ప్రతిపక్షాల కుట్ర, 6. వెనుకబడిన వర్గాల సంక్షేమం, కార్పొరేషన్ల ఏర్పాటు,, 7. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమం, 8. కరోనా నియంత్రణ– ప్రభుత్వ చర్యలు, 9. వైద్య, ఆరోగ్య రంగం– ఆరోగ్యశ్రీ, 10. వ్యవసాయం ఇన్‌పుట్‌సబ్సిడీ, ఆర్‌బీకేలు, సున్నావడ్డీ రుణాలు, మద్దతు ధర, వైఎస్ఆర్ జలసిరి, 1. గ్రామసచివాలయ, మెరుగైన పనితీరు, 12. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, 13. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరు, 14. మహిళా సాధికారికత, వైఎస్ఆర్ చేయూత, ఆసరా, సున్నావడ్డీ, 15. మద్యం నియంత్రణ, ప్రభుత్వ సంస్కరణలు, 16. సాగునీటి ప్రాజెక్ట్‌లు, రివర్స్ టెండరింగ్, 18. అవినీతి నిర్మూలన, పారదర్శక పాలన, 19. పారిశ్రామికాభివృద్ధి, ప్రభుత్వ చర్యలు, 20. 9 గంటల ఉచిత విద్యుత్, ప్రభుత్వ సంస్కరణలు, 21. నూతన ఇసుక విధానం.

### చంద్రబాబు డ్రామాలు ఆపాలి: మద్దాల గిరి

చంద్రబాబు రైతులను ఏనాడు ఆదుకోలేదని, తుపాను బాధిత రైతులకు పరిహారం సక్రమంగా ఇవ్వలేదని ఎమ్మెల్యే మద్దాల గిరి విమర్శించారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ ఎగవేసిన ఘనత చంద్రబాబుదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు పెట్టిన బకాయిలను సీఎం వైఎస్ జగన్ చెల్లించారని, ఇప్పటికే తుపాను బాధితులకు పరిహారం ప్రకటించారని తెలిపారు. తుపాను వల్ల చనిపోయినవారికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారని చెప్పారు. చంద్రబాబు ఇప్పటికైనా డ్రామాలు ఆపాలని హితవు పలికారు.

### అసెంబ్లీ వాయిదా

సంతాప తీర్మానాలు ఆమోదించిన తర్వాత శాసనసభను స్పీకర్ స్పీకర్ తమ్మినేని సీతారాం కొద్దిసేపు వాయిదా వేశారు. టీ విరామం తర్వాత స్పీకర్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. సీఎం వైఎస్ జగన్, మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, కన్నబాబు, అనిల్ కుమార్ యాదవ్, చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి.. టీడీపీ నుంచి అచ్చెన్నాయుడు ఈ సమావేశానికి హాజరయ్యారు. బీఏసీ సమావేశానికి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు హాజరుకాలేదు. నివర్ తుపాను నష్టంపై చర్చించాలని యనమల రామకృష్ణుడు కోరగా... చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. బీఏసీలో నిర్ణయం తీసుకుని సభలో చర్చిందామని సూచించారు.

### మండలి సమావేశాలు ప్రారంభం

సోమవారం ఉదయం 10 గంటల సమయంలో శాసనమండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసన మండలిలో కూడా ప్రణబ్ ముఖర్జీ, ఎస్పీ బాలసుబ్రమణ్యంతో పాటు మాజీ ఎమ్మెల్సీల మృతికి సంతాప తీర్మానాలను ఆమోదించారు. కొత్తగా ఎన్నికైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసన మండలి సభ్యులు జకీయా ఖానుమ్, పందుల రవీంద్ర, డొక్కా మాణిక్య వరప్రసాద్ సమావేశాలకు హాజరయ్యారు. సంతాప తీర్మానాలు ఆమోదించిన తర్వాత మండలి చైర్మన్‌ను సభను అరగంట పాటు వాయిదా వేశారు. నివర్ తుపాను నష్టంపై చర్చకు అంతకుముందు టీడీపీ వాయిదా తీర్మానం ఇవ్వగా మండలి చైర్మన్ షరీఫ్ తిరస్కరించారు.

### ఎస్పీ బాలు మృతికి సంతాపం

ప్రఖ్యాత సినీ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం మరణం పట్ల శాసనసభ సంతాపం ప్రకటించింది. తన సుమధుర గానంతో ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించారని కొనియాడారు. ఆయన గౌరవార్థం? నెల్లూరులోని మ్యూజిక్, డాన్స్ ప్రభుత్వ పాఠశాలను డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం మ్యూజిక్, డాన్స్ పాఠశాలగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు.

### మాజీ ఎమ్మెల్యేల మృతికి సంతాపం

మాజీ ఎమ్మెల్యేలు జనార్దన్, డాక్టర్ రవీంద్ర రాజు, కె. చంద్రమోహన్, పైడికొండల మాణిక్యాలరావు, పి. అమ్మిరాజు, భమిడి నారాయణస్వామి, కూనపరెడ్డి వీర రాఘవేంద్రరావు, బల్లి దుర్గాప్రసాదరావు, మంగపతిరావు, ద్రోణంరాజు శ్రీనివాస్, మోచర్ల జోహార్, కందుల శివానందరెడ్డి, వైటీ రాజా, డీకే సత్యప్రభలకు శాసనసభ సంతాపం తెలిపింది. ఆయా నియోజవర్గాలకు వీరంతా అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ శీతాకాల సమావేశాలు సోమవారం ఉదయం 9 గంటల సమయంలో ప్రారంభమయ్యాయి. మొదటి అంశంగా సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ కుమార్ ముఖర్జీ మృతికి ముందుగా సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.

### సభలో చంద్రబాబు ప్రవర్తనను ఖండిస్తూ తీర్మానం

ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ప్రవర్తనను ఖండిస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. చంద్రబాబు వ్యవహారశైలిపై రూల్ 77 ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. తీర్మానాన్ని పరిశీలనలోకి తీసుకుంటున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. సరైన సమయంలో చర్యలు తీసుకుంటామని, సభలో దురదృష్టకరమైన పరిణామం నేనెప్పుడూ చూడలేదని స్పీకర్ పేర్కొన్నారు.

## విశాఖపట్నం పోర్టుకు అతి భారీ రవాణా నౌక



విశాఖపట్నం (ప్రజాపాలన) : జిల్లాలోని విశాఖ ఓడ రేవుకు భారీ నౌక వచ్చింది. సోమవారం పోర్ట్ ఇన్నర్ హార్బర్‌లోకి ఓస్లో అనే అతి భారీ రవాణా నౌక చేరింది. ఈ నౌక 229.20 మీటర్ల పొడవు, 38 మీటర్ల భీమ్ కలిగి ఉంది. గత ఏడాది భారీ నౌకలను ఇన్నర్ హార్బర్‌లోకి తీసుకు వచ్చేందుకు విశాఖ పోర్ట్ అధికారులు సింగపూర్‌లో సిములేషన్ స్టడీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ భారీ నౌక నేటి ఉదయం పోర్టు చేరగా.. అధికారలు ఏడో బెర్త్‌ను ఇచ్చారు. ఓస్లో భారీ రవాణా నౌక సౌత్ ఆఫ్రికాలోని రిచర్డ్ బే పోర్ట్ నుంచి బయలుదేరి స్టీమ్ కోల్‌తో విశాఖ పోర్టుకు చేరుకుంది. ఈ రవాణ(కార్గో) నౌక చూపరులను తెగ ఆకర్షిస్తోంది. పోర్టు చరిత్రలో మొట్ట మొదటిసారిగా ఇటువంటి భారీ లోడ్‌ను కలిగిన కార్గో నౌక రావటం గొప్ప విషయమని ఓడరేవు అధికారులు భావిస్తున్నారు.

## హత్యాయత్నాన్ని అడ్డుకున్న అంగన్‌వాడీ కార్యకర్త



అంగన్‌వాడీ కార్యకర్త గుడివాడ పద్మావతి

మచిలీపట్నం (ప్రజాపాలన) : రాష్ట్ర మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) కోసం నా ప్రాణాలైనా ఇస్తానని అంగన్‌వాడీ కార్యకర్త గుడివాడ పద్మావతి పేర్కొన్నారు. మంత్రి పేర్ని నానిపై హత్యాయత్నం ఘటన జరిగిన సందర్భంలో అక్కడే ఉన్న ఆమె నిందితుడిని పక్కకు లాగి వెనుకకు పడిన మంత్రి పేర్ని నానిని పద్మావతి లేవదీసే ప్రయత్నం చేశారు. ఘటన అనంతరం ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మంత్రి పేర్ని నాని కోసం అవసరమైతే ప్రాణాలైనా ఇస్తానని ఉద్వేగంగా పేర్కొంది. నియోజకవర్గంలో ఎస్కార్ట్ లేకుండా.. వర్ధమాన రాజకీయ నాయకులకు భిన్నంగా రాష్ట్ర మంత్రి పేర్ని నాని ఉంటారు. మంత్రి హెూదా ఎక్కడా చూపరు. ఒక్కోసారి గన్‌మెన్‌లను కూడా దగ్గర ఉండనీయరు. నియోజకవర్గంలో ఎక్కడా ఎస్కార్ట్ వాహనం సౌండ్ విన్పించదు. ఎక్కడకు వెళ్లినా నాయకులు, కార్యకర్తలతోనే ఏ వాహనం అందుబాటులో ఉంటే ఆ వాహనంలోనే వెళ్లి పోతుంటారు. ఇంటివద్ద రోజూ వందలాది మందిని నేరుగా కలుస్తుంటారు. మధ్యలో ఎవరికి చాన్స్ ఇవ్వరు. నేరుగా వారి సమస్యలు వినడం అక్కడికక్కడే పరిష్కారం చూపడం నాని శైలి. తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న నాని కుల మతాల కతీతంగా తండ్రిని మించిన తనయుడిగా నియోజకవర్గంపై పట్టు సాధించారు. గడిచిన ఏడాదిలో బందరు పోర్టు, మెడికల్ కళాశాల, ఫిషింగ్ హార్బర్ ఇలా వేలకోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. మరొక పక్క గతంలో ఎన్నడూ లేని విధంగా వందల కోట్ల విలువైన అభివృద్ధి పనులు కూడా జరుగుతున్నాయి. ఇవి గిట్టని ప్రత్యర్థులు పథకం ప్రకారమే ఆయన్ని బలహీన పర్చేందుకే ఆయన ప్రధాన అనుచరుడైన మోకాను అంతమొందించారు. ఇప్పుడు తాజాగా ఆయనపైనే హత్యాయత్నానికి ఒడిగట్టారన్న విమర్శలు విన్పిస్తున్నాయి.

### భద్రతా వైఫల్యం !

ఘటన జరిగే సమయంలో ఇంటి వెలుపల సుమారు 30 మందికి పైగా కార్యకర్తలున్నారు. పక్కనే ఉన్న పార్టీ కార్యాలయం వద్ద కూడా పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులున్నారు. కార్యకర్తల మధ్యలో ఉన్న నాగేశ్వరరావు ఘటన జరిగిన సమయంలో మంత్రి ఇంటి వద్ద కేవలం ఇద్దరే.. ఇద్దరు కానిస్టేబుల్స్ ఉన్నారని చెబుతున్నారు. మార్కెట్ పనులు పరిశీలిస్తున్న సమయంలో మోకాపై ఊహించనిరీతిలో దాడిచేసి హత మార్చారని, ఇప్పుడు తనపై కూడా అదే రీతిలో అటాక్ జరిగిందని మంత్రి పేర్ని నాని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాగేశ్వరరావు టీడీపీ కార్యకర్త కావడంతో వెనుక ఏదైనా దురుద్దేశం ఉండిఉండవచ్చునన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఏదేమైనప్పటికీ సమగ్ర విచారణ జరిపితే కానీ వాస్తవాలు వెలుగు చూడవని ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.

### హత్యయత్నంపై ఖండన

మచిలీపట్నం టౌన్: రాష్ట్ర రవాణా, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని)పై ఆదివారం జరిగిన హత్యాయత్నం ఘటనను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని తీవ్రంగా ఖండించారు. దాడి నుంచి బయటపడిన మంత్రి పేర్ని నాని కలిసిన ఆయన పరామర్శించారు. అనంతరం ఆళ్ల నాని మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని, దోషులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. మంత్రి పేర్ని నాని పై హత్యాయత్నం సమాచారం తెలిసిన వెంటనే ఏలూరు నుంచి హుటాహుటిన బయలుదేరి ఆయన మచిలీపట్నం చేరుకున్నారు. వివాద రహితుడిగా, సౌమ్యుడిగా ఉన్న పేర్ని నాని పై హత్యాయత్నంకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ఈ ఘటనలో నిందితుడి వెనుక ఎవరు ఉన్నదీ బయటకు తీసి పోలీసులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. పేర్ని నానిపై హత్యాయత్నాన్ని పలు సంఘాలు, పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు అంబటి ఆంజనేయులు, ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఏపీ ఐఅండ్‌పీఆర్ ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బి.సత్యనారాయణసింగ్, ఆంధ్రప్రదేశ్ ముస్లిం సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఎండీ సద్‌రుద్దీన్ ఖురేషి, కాపునాడు ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు అనుమకొండ కృష్ణ, పలు దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

## నటించడం మా సీఎంకు రాదు: కన్నబాబు

### ఏపీ అసెంబ్లీలో వ్యవసాయ రంగంపై చర్చ



అమరావతి (ప్రజాపాలన) : రైతులకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కన్నబాబు అన్నారు. అధికారంలోకి రాగానే రైతు పక్షపాతినని సీఎం జగన్ ప్రకటించారని గుర్తుచేశారు. రైతులకు ఉచితంగా బోర్లు, మోటార్లు, పైపులు ఇస్తున్నామన్నారు. పంటల కొనుగోలుకు రూ.3,200 కోట్లు కేటాయించామని వెల్లడించారు. రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామని, సహకార రంగాన్ని ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా సీఎం జగన్ ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి విస్తారంగా వర్షాలు పడుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. పరిపాలకుడు బాగుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాల తొలి రోజున వ్యవసాయరంగంపై చర్చ సందర్భంగా మంత్రి కన్నబాబు సుదీర్ఘ ప్రసంగం చేశారు.

### అన్నీ తానే చేసినట్లు చంద్రబాబు ఫోజులు..

శాసనసభలో కన్నబాబు మాట్లాడుతూ.. 'రుణమాఫీ పేరుతో చంద్రబాబు రైతులను మోసం చేశారు. టీడీపీకి అమరావతి రైతులే తప్ప మిగతా రైతులు కనిపించడం లేదు. వరదల సమయంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నాం. డిసెంబర్ నెలాఖరుకల్లా బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. రంగుమారిన, మొలకెత్తిన ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని సీఎం చెప్పారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకునే బాధ్యత మాది. సీఎం జగన్ స్వయంగా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేశారు. ఏరియల్ సర్వేలను గాలి సర్వేలని చంద్రబాబు, లోకేష్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గతంలో చంద్రబాబు చేసిన సర్వేలను ఏమనాలి. హుద్‌హుద్ తుపాను వస్తే అన్నీ తానే చేసినట్లు చంద్రబాబు ఫోజులిచ్చారు. నటించడం మా ముఖ్యమంత్రికి రాదు.

### రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు

ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే.. ఆ సీజన్‌లోనే పరిహారం ఇవ్వాలనేది సీఎం జగన్ ఆదేశం. ఉచిత పంటల బీమాను అమలు చేస్తున్నాం. ఈ క్రాప్‌లో నమోదు చేసుకుంటే చాలు ఉచిత పంటల బీమా వర్తింపు. రైతుల కోసం రాష్ట్రప్రభుత్వమే బీమా కంపెనీని ఏర్పాటు చేస్తుంది. కేంద్రం అనుమతి వచ్చిన వెంటనే బీమా కంపెనీని ఏర్పాటు చేస్తాం. రైతు భరోసా కింద ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రూ.11,981 కోట్లు వేశాం. ఏడాదిన్నరలో నేరుగా రైతుల ఖాతాల్లో రూ.13,463 కోట్లు వేశాం. పొగాకు రైతులనుసైతం ఆదుకునేందుకు పొగాకును కొనుగోలు చేశాం. సుమారు రూ.120 కోట్లతో పొగాకును కొనుగోలు చేశాం. రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. చేయూత పథకం కింద మహిళలకు పాడి పశువులు అందిస్తున్నాం. సహకార చక్కెర కర్మాగారాలను చంద్రబాబు అమ్మేశారు. చక్కెర కర్మాగారాల పునరుద్ధరణ కోసం మేం సబ్‌కమిటీలను వేశాం కరోనా సమయంలో ధరలు పడిపోయిన అరటి, బత్తాయి పంటలను కొన్నాం. ధర పడిపోయిన ప్రతిసారి ఉల్లిని కొనుగోలు చేశాం' అని వివరించారు.

## పేద విద్యార్థిని నీట్‌లో సీటు



కూనవరం (ప్రజాపాలన) : పేదింటి విద్యార్థిని గడ్డం ప్రేమలత సీట్‌లో సీటు సాధించింది. కూనవరం గ్రామానికి చెందిన ప్రేమలత తల్లిదండ్రులు చిరువ్యాపారులు. తండ్రి చెప్పుల దుకాణం నడుపుతూ, తల్లి తోపుడు బండిపై ప్లాస్టిక్ వస్తువులు అమ్ముతూ జీవిస్తున్నారు. తల్లిదండ్రులు పెద్దగా చదువు కోనప్పటికీ తమ పిల్లలను చదివించాలన్న దృఢ సంకల్పంతో చాలీచాలని సంపాదనతోనే ఇద్దరు పిల్లలను మాంటిస్సోరీ కాన్వెంట్‌లో 6వ తరగతి వరకూ చదివించారు. అనంతరం ప్రేమలత 7, 8 తరగతులు కోతులగుట్ట ఏపీఆర్ గురుకుల పాఠశాలలో చదివింది. జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఎటపాకలో తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకూ చదివింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన ఆలిండియా స్థాయి జేఈఈ (జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్) మెయిన్స్‌లో మంచి ర్యాంక్ సాధించి, త్రిపుర రాష్ట్రం అగర్తలలో నిట్‌లో (ఎన్ఐటీ) సీటు సాధించింది. సివిల్స్ సాధించడమే తన లక్ష్యమని ప్రేమలత తెలిపింది.

## పోలవరంపై సీఎం అఖిలపక్షం ఏర్పాటు చేయాలి: రామకృష్ణ

విజయవాడ (ప్రజాపాలన) : పోలవరం ప్రాజెక్టుపై సీఎం జగన్ తక్షణమే రాజకీయ పార్టీలు, రైతు సంఘాల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో పోలవరం నిర్మాణ స్థితిగతులపై అఖిలపక్షం సమావేశమైంది. ఈ సమావేశంలో రామకృష్ణతో పాటు కాంగ్రెస్ నేతలు తులసి రెడ్డి, గంగాధర్, రైతు సంఘం నేత వడ్డే శోభనాధీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ...పోలవరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తక్షణమే రాజకీయ పార్టీలు, రైతు సంఘాల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని...అవసరం అయితే ప్రధాన మంత్రి వద్దకు ఒక ప్రతినిధి వర్గాన్ని తీసుకుని వెళ్ళి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఒత్తిడి పెంచాలని అన్నారు. ప్రాజెక్టు ఎత్తును 150 అడుగులకు తగ్గించరాదని... నీటి నిల్వ సామర్థ్యం 194 టీఎంసీలుగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలన్నారు. పునరావాస ఉపాధి ఆర్‌ఆర్ ప్యాకేజీకి మొట్టమొదటి ప్రాధాన్యత కల్పించాలని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ ఆఫీస్ హైదరాబాద్ నుండి రాజమండ్రికి తరలించాలని రామకృష్ణ తెలిపారు. తులసిరెడ్డి మాట్లాడుతూ...పోలవరం ఆవశ్యకత గురించి చిత్రాలతో కూడిన నమూనాల తులసిరెడ్డి తెలిపారు. ఫిజికల్‌గా పోలవరం ఓవరాల్‌గా 72 శాతం పూర్తి అయ్యిందని... ఫైనాన్షియల్‌గా చూస్తే కేవలం 30 శాతం మాత్రమే పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. డబ్బుల దగ్గర కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సమస్య తలెత్తుతుందని అన్నారు. కేంద్రమే పోలవరం ప్రోజెక్టును పూర్తి చెయ్యాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలవరంపై కేంద్రానికి లేఖలు రాసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# "డైనామిక్"ముఖ్యమంత్రి కి,"లోకల్ హీరో"ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదములు

### 74వ వార్డు ప్రజల మనోగతం!



విశాఖపట్నం (ప్రజాపాలన) : గాజువాక నియోజకవర్గం జీవిఎంసీ 74వ వార్డు పరిది పెదకోరాడ గ్రామంలో డ్రైనేజీలు కల్వర్టులు, కొండవాలు ప్రాంతాల్లో మెట్లు,కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ ఫ్లోరింగ్ తదితర పనులకు శంకుస్థాపన చేసి తొందరగా పూర్తి చేసినందుకు గ్రామ ప్రజలు థాంక్యూ సీఎం సార్, థాంక్యూ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సారంటూ వైయస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి,గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, 74వ వార్డు వైయస్ఆర్సీపీ అభ్యర్థి తిప్పల వంశీ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పాల్గోన్న తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ వైయఆర్సీపీ ప్రభుత్వం చెప్తే చేస్తుంది చేసిందే చెపుతుంది, నియోజకవర్గ పరిధిలోని అన్ని వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని నియోజకవర్గ అభివృద్దే ఎమ్మెల్యే నాగిరెడ్డి ద్యేయమని అన్నారు, వార్డు అభ్యర్ది వంశీ రెడ్డి మాట్లాడుతూ 74వ వార్డులో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసి వెంటనే పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నని వార్డులో ఏ సమస్య ఉన్న పరిస్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు గ్రేటర్ విశాఖలోనే 74వ వార్డుని అభివృద్ధి పథంలో నెంబర్ వన్ గా నిలుపుతానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉక అప్పలరాజు, వెంపాడ ప్రసాద రెడ్డి,శీరపు కుంచారావు, పి అప్పలరెడ్డి, మూర్తి, సుధ, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# 76వ వార్డులో గడప గడపకు వెళ్లి ఓటు హక్కు నమోదు చేసుకోవాలి : మంత్రి శంకర్ నారాయణ!



విశాఖపట్నం (ప్రజాపాలన) : పెదగంట్యాడ మండలం గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 76వ వార్డులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆదేశానుశారం 76వ వార్డు వైయస్ఆర్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి మంత్రి శంకర్ నారాయణ ఆధ్వర్యంలో నడుపూరు గోపాల్ రెడ్డి నగర్ లో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గొందేశి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మంత్రి శంకర్ నారాయణ మాట్లాడుతూ ఓటు హక్కు లేని ప్రతి ఒక్కరు ఆన్ లైన్ ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఓటర్ లిస్టులో ఉన్నది లేనిది చెక్ చేసుకొనుటకు అవకాశం ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవి రమణరెడ్డి,ఋషి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కా సత్యనారాయణ, లక్ష్మీపతి, గాజువాక పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ శీరం రమణ, జి చిన్న రావు, సిలుకు ప్రసాద్, ఎండా కృష్ణ, పల్లం గోపి, శీర దేముడు, శీర చిన్నారావు, అప్పారావు, కోటేశ్వరరావు, రవి, మణికంఠ, సిహెచ్ సిలుకు, నగేష్, ఎస్ కోటి, ఎస్ శ్రీను, ఎన్ కుమార్, కృష్ణ, ఎస్ వెంకట్రావు, ఎస్ సింహాచలం, గృహిణులు, మహిళలు, యువకులు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాలు మీద అవగాహన సదస్సు కార్యక్రమం

### గాజువాక క్రైమ్ యస్. ఐ, వెంకట్రావు



విశాఖపట్నం (ప్రజాపాలన) : గాజువాక లో రాత్రిపూట మరియు పగటిపూట ఇంటి దొంగతనాలు జరుగుతున్నాయి కావున మీ విలువైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా బ్యాంకులో భద్రపరచుకోవాలి ప్రజలు వారి సొంత ఊరు విహారయాత్రలు గాని వెళ్ళినప్పుడు మీరు ప్లే స్టోర్ లో ఎల్ హెచ్ ఎం ఎస్ యాప్పు డౌన్లోడ్ చేసుకుని రిజిస్టర్ చేసుకొని దగ్గర్లో ఉన్న పోలీస్ వారి ద్వారా ఎల్ హెచ్ ఎం ఎస్ సీక్రెట్ కెమెరాలు ఉచితంగా మీ ఇంట్లో పెట్టించుకోవలని ఎల్ హెచ్ ఎం ఎస్ యాప్ ద్వారా మీరు పోలీసువారికి అభ్యర్థి పంపినప్పుడు. వెంటనే పోలీసువారికి సీక్రెట్ కెమెరా ను ఉచితంగా మీ ఇంట్లో అమర్చి మీ ఇంటి తగిన భద్రత కల్పిస్తారు మీ ఇంటికి తాళం వేసి బయటికి వెళ్ళినప్పుడు మీ ఇంట్లో కొంచెం చూసుకొని ఇరుగు పొరుగు వారికి చెప్పాలి వస్తే ప్రధాన నుంచి దూరంగా ఉంచి మాట్లాడండి వీలైతే బ్లాక్ చేయండి అనుమానం వస్తే పోలీసులు పిలవండి బంగారం వెండి ఆభరణాలు సెల్ఫోన్ మరియు ఇతర విలువైన వస్తువులుపంచ రాజు వీలైనంతవరకూ కిటికీలు తెరచి ఉంచ రాదు ఇంట్లో మేడపైకి పడుకోడానికి వెళ్ళినప్పుడు వీలైనంతవరకు ఇంట్లో ఎవరైనా ఒకరు ఉండేటట్లుగా చూసుకోవాలి మరియు విలువైన వస్తువులు నగదు ఆ ఇంటిలో ఉంచరాదు ఇంట్లో పనిమనిషి నేర్చుకునేటప్పుడు వారి యొక్క ఫోన్ నెంబర్ ఫోటో మరియు గుర్తింపు కార్డు ఆధార్ కార్డు తీసుకొని వీలైతే వాళ్ళ ఇంటి కి ఒక వ్యాపారి వెళ్లి చూడవలెను పనివారిని కనిపించే విధంగా విలువైన వస్తువులు నగదు మరియు తాళాలు ఉంచరాదు అలాగే కాలనీవాసులకు పాయింట్స్ బుక్ నుంచి తగిన భద్రతను పోలీసు వారు కల్పించిన వారు ఏరియాలో రాత్రి మరియు పోలీసువారికి సమాచారం మరియు పగటి దస్తి తెలుగు పోలీసు వారికి తగిన సహకారం అందించి నేర సమాచారం తెలియపరచాలి మోటార్ వాహనాలు జిపిఎస్ మరియు అలారం పరికరాలను అమర్చి మోటార్ సైకిల్ దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి మోటార్ సైకిల్ ను ఇంటి లోపల మాత్రమే సరైన తాళం వేసి భద్రపరుచుకోవాలి మోటార్ వెహికల్స్ టూ వీలర్ లాక్ ఫోర్ వీలర్ లాక్ తప్పనిసరిగా అమర్చుకోవాలి వీలైనంతవరకూ డిక్కీలో నందు గాని టాంక్ కవర్ లందు గాని విలువైన వస్తువులు డాక్యుమెంట్స్ గాని ఉంచరాదు మీ గ్రామంలో గాని వీధుల్లో గాని ఊరులో గాని ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన ఎడల వెంటనే మీకు దగ్గరలో ఉన్న పోలీస్ వారికి తెలియ పరచ వలెను యాజమాన్యం వారు అపార్ట్మెంట్ లకు ఇళ్లకు పార్కింగ్ స్థలాలకు కచ్చితంగా సీసీటీవీ కెమెరాలు అమర్చుకోవాలని అపార్ట్మెంట్ లో వాచ్మెన్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి అపార్ట్మెంట్ వచ్చి పోయే వారి వివరాలు ఒక బుక్ చేయాలి చైన్ స్నాచింగ్ జాగ్రత్తగా తీసుకో తమ యొక్క బంగారు ఆభరణాలు బయటకు కనబడకుండా చీర కొంగు గాని చున్ని గాని కప్పుకో వలెను మహిళలు బంగారు ఆభరణాలు ధరించి నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్ళరాదు మహిళలు వేకువజామున వాకింగ్ కి వెళ్ళినప్పుడు ఒంటరిగా వెళ్ళరాదు గ్రూపుగా వెళ్ళవలెను మహిళలు ఒంటరిగా రోడ్డు మీద వెళ్తున్నప్పుడు ముందు వెనక గమనించగలరు నేరాల గురించి సమాచారం అందించండి పోలీసు వారి సహాయాన్ని తక్షణమే ఉచితంగా పొందండి అలాగే సైబర్ క్రైమ్ నేరాలు పట్ల అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు బ్యాంకు అధికారులకు ఎవరైనా ఫోన్ చేసి మీయొక్క బ్యాంకు అకౌంట్ మరియు ఏటీఎం కార్డు వివరాలు సి వి వినెంబరు ఓటిపి నెంబర్ ర్ సి క్రెడిట్ పిన్ నెంబర్ను ఎవరైనా అడిగినట్లు అయితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పరాదు మరియు సైబర్ క్రైమ్ పోలీసులు వారికి తెలియపరచాలి బ్యాంకు వారు ఎప్పుడు ఫోన్ చేసి ఎటువంటి వివరాలు అడగరు ప్రజలందరూ పోలీసులు అని సిఆర్పిఎఫ్ 43 చెబుతుంది కాబట్టి ఒక బాధ్యతగల పౌరులు అనుమానితులు గురించి సమాచారం అందించివిశాఖపట్నం సిటీ నేర రహిత సిటీగా చేయడానికి మీరు పోలీసువారికి సహకరించగలరని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను నేరాలు జరిగిన తర్వాత కేసులు పెట్టి విచారణ చేయడం కన్నా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని నేరాలు జరగకుండా చూసుకోవడమే విశాఖపట్నం సిటీ పోలీస్ వారి యొక్క ప్రధాన లక్ష్యం విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ గారు నేర నివారణ చర్యలు గురించి ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నప్పటికీ నేరాలు అక్కడ జరుగుతున్నది కాబట్టి అందరు నేరాల గురించి అవగాహన పెంచుకొని తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని విశాఖపట్నం సిటీ పోలీస్ వారు ఆకాంక్షిస్తున్నారు మీకోసం మీ విశాఖపట్నం సిటీ పోలీస్ ఫోన్ చేస్తే తక్షణమే తగిన సహాయం అందిస్తున్నాము.

# కేబుల్ ఆపరేటర్లను ప్రభుత్వం ఆదుకోవాలి!

### అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి (ఆర్.ఆర్.నాయుడు)



విశాఖపట్నం (ప్రజాపాలన) : ఎలక్ట్రికల్ విభాగం విధిస్తున్న పోల్ టాక్సు వల్ల కేబుల్ ఆపరేటర్ల పై మోయలేని భారం పడుతోందన్నారు.ప్రభుత్వం వెంటనే పోల్ టాక్సును రద్దుచేయాలని నాయుడు కోరారు. కేబుల్ ఆపరేటర్లను అసంఘటిత కార్మికులుగా గుర్తించి వారికీ భీమా సదుపాయాన్ని కల్పించాలన్నారు. కేబుల్ రంగంపై ఉన్న జీఎస్టీ తగ్గించాలని కోరారు. కేబుల్ ఆపరేటర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి రుణాలు మంజూరు చెయ్యాలని నాయుడు కోరారు. గత ముప్పై సంవత్సరాల్నుంచి ఎన్ని ప్రభుత్వాలు మారినా కేబుల్ ఆపరేటర్లపై ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితోనే వ్యవహరిస్తున్నాయని నాయుడు ఆగ్రహం వ్యక్తం చేసారు. పాదయాత్రలో జగన్ కేబుల్ ఆపరేటర్లకు న్యాయం చేస్తానని ఇచ్చిన హామీని నిలుపుకోవాలని నాయుడు కోరారు.

# సీఎం కప్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వంశీకృష్ణ యాదవ్



విశాఖపట్నం (ప్రజాపాలన) : జననేత, దేశంలో అనతి కాలంలోనే దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా పరిపాలన వ్యవస్థ ను నడిపిస్తున్న ప్రియతమ నేత ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీ జూబ్లీ గ్రౌండ్ లో సీఎం కప్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో వైసీపీ శ్రేణులు, వీసీ ప్రసాద్ రెడ్డి గారితో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని మెరుగుపరుచుటకు, ఆటల ద్వారా శక్తిని,ఆహ్లాదాన్ని పెంపొందించుటకు ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. 98 వార్డ్ లో యువకులు పాల్గొనే విధంగా కార్యాచరణ రూపొందించమని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జీలు మళ్ళా విజయప్రసాద్ గారు, కె కె రాజు వెంకటరావు, వైసీపీ కార్పొరేట్ అభ్యర్థులు, బీసీ చైర్మన్లు, డైరెక్టర్లు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# స్వామివారికి పంచామృత అభిషేకాలు



మధురవాడ (ప్రజాపాలన) : కార్తీక మాసం శోభ, జోన్ 1 బక్కనపాలెం, ఎన్. టి.ర్ కాలనీ లో వేంచేసి యున్న కాశీ అన్నపూర్ణ దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి సోమవారం శుభ సందర్భంగా వేకువజామున 4 గంటల నుంచి స్వామి వారికి విశేషంగా పంచామృత అభిషేకాలు విశేష పూజలు ఆలయ ప్రధాన అర్చకులు గరిమెళ్ళ శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అలాగే ఈరోజు సాయంత్రం 6 గంటలకు అఖండ దీపారాధన కార్యక్రమం చేస్తున్నట్లు సహాయ అర్చుకులు రమణమూర్తి శర్మ తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరిస్తూ హరహర మహాదేవ శంభో శంకర అంటూ శివ నామ స్మరించి తరించారు.

# ఇన్వాస్ పేరుతో అధునాతన షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు



గాజువాక (ప్రజాపాలన) : జీవీఎంసీ 73 , 74 , 75 , 76 వార్డు ప్రజలకు అందుబాటులో 73 వ వార్డు పరిధి సమత నగర్ ప్రధాన కూడలిలో ఇన్వాస్ పేరుతో అధునాతన షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని కాంప్లెక్స్ అధినేత శ్రీనివాస్ తెలిపారు, ఈ సందర్భంగా కర్నేడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంతలలో నివసిస్తున్న ప్రజలకు ఉపయోగపడే బ్యాంకులు కానీ, కళ్యాణమండపలు కానీ, హాస్పిటల్ కానీ మెడికల్ షాపులు కానీ దగ్గిరలో అందుబాటులో లేవని వీటిలో దేనికోసం వెళ్లాలన్న సుమారు రెండు, మూడు కిలోమీటర్ల వెళ్ళవలసి వస్తోందని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇవ్వని ఒకే చోట ఏర్పాటు చేయడం కోసం ఈ కాంప్లెక్స్ ను నిర్మించడం జరిగిందని చెప్పారు. కార్తీక మాసం సోమవారం రోజున ఈ కాంప్లెక్స్ పూజా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అదృష్టంగా బావిస్తున్నామన్నారు. ఈ పూజా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంతర్రాష్ట్ర నకిలీ మద్యం స్వాధీనం చేసుకున్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, ముగ్గురు వ్యక్తుల అరెస్ట్



విశాఖపట్నం (ప్రజాపాలన) : వివిధ రసాయనాలతో తయారు చేసిన మద్యాన్ని నగర స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో అధికారులతో పాటు శ్రీకాకుళం, విశాఖ జిల్లా పోలీస్ అధికారులు, గాజువాక ఎక్సయిజ్ అధికారులు, ఒడిస్సా పోలీస్ అధికారులు, సంయుక్తంగా చేసిన దాడులలో ముగ్గురు వ్యక్తులను అదువులోకి తీసుకున్నట్టు ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ అజిత వెజెండ్ల తెలిపారు. శనివారం పోలీస్ కమిషనర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గాజువాక వడ్లపూడి పెట్రోల్ బంకు సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అటుగా వెళ్తున్న కారుని ఆపి తనిఖీ చేయగా కార్ లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులనుంచి నుంచి రాయల్ స్టాగ్ 150 ఎం.ఎల్ 250 సీసాలను పట్టుకున్నారు.వారిని విచారించగాకార్ ఒకటి, సెల్ ఫోన్లు, మెక్ డోల్ ఒకటి, పది నిప్ సీసాలు,జమైకా బీర్ సీసాలు 2,రెక్ట్ ఫైడ్ స్పిరిట్, నూట యాభై ఖాళీ సీసాలు, ఇంపీరియల్ బ్లూ,రాయల్ స్టాగ్ విస్కీ, ఎంసీ విస్కీల వాటి లేబుల్ ఛార్జు34 వరకు స్వాధీనం చేసుకున్నమని,ఈ మద్యాన్ని తయారు చేస్తున్న బరంపురానికి చెందిన నాగిరెడ్డి తిరుమల, కంకిపాడు శ్రీనివాస్, సాగర్ కుమార్ సాహు, లను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని ఆమె తెలిపారు. అయితే ఈ నకిలీ మద్యం తాగడం వల్ల కాలేయం,క్లోమం దెబ్బతింటుందని,కాబట్టి ఎవరూ నకిలీ మద్యాన్ని సేవించరాదని సూచించారు. ఈ ఆపరేషన్ లో విశాఖపట్నం సిటీ ఎడిషన్ ఎస్.పి అజిత వేజండ్ల రూరల్ ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ విశాఖపట్నం సిటీ డి సి టి శ్రీనివాసరావు ఏ సి ఎస్ సి బి భాస్కర్ రావు శ్రీకాకుళం డి.ఎస్.పి టి ఎస్ ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి ఎక్సైజ్ అధికారులు ఎం కృష్ణ కుమారి జయరాం రెడ్డి డి చంద్రశేఖర్ రాజు సిటీ ఎస్ఈబి ఎస్ ఐ సనపల ఖగేశ్వరరావు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# థాంక్యూ సీఎం సార్ థాంక్యూ ఎమ్మెల్యే!

విశాఖపట్నం (ప్రజాపాలన) : గాజువాక నియోజకవర్గము 74 వ వార్డు పెదకోరడా గ్రామంలో డ్రైనేజీలు కల్వర్టులు, కొండవాలు ప్రాంతాల్లో మెట్లు,కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ ఫ్లోరింగ్ తదితర పనులు శంకుస్థాపన చేసి తొందరగా పూర్తి చేసినందుకు గ్రామ ప్రజలు థాంక్యూ సీఎం సార్,థాంక్యూ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గారు అంటూ గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి,74 వ వార్డు వైసీపీ అభ్యర్థి తిప్పల వంశీ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాలుగోన్న గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పలదేవన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చెప్తే చేస్తుంది చేసిందే చెపుతుంది అని, నియోజకవర్గ పరిధిలోని అన్ని వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని నియోజకవర్గ అభివృద్దే ఎమ్మెల్యే నాగిరెడ్డి ద్యేయం అని అన్నారు. వార్డు అబ్యర్ది వంశీ రెడ్డి మాట్లాడుతూ 74 వ వార్డులో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసి వెంటనే పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నని వార్డ్ లో ఏ సమస్య ఉన్న పరిస్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు గ్రేటర్ విశాఖలో74 వ వార్డుని అభివృద్ధి పథంలో నెంబర్ వన్ గా నిలుపుతానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉక అప్పలరాజు వెంపడా ప్రసాద రెడ్డి, శిరపు కుంచారవు, పి. అప్పల రెడ్డి, మూర్తి, సుధ, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు

# గుడ్లూరుకు" ఇంచార్జ్ తహసీల్దార్ నియామకం"

గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు మండల రెవిన్యూ కార్యాలయానికి నూతన ఇంచార్జ్ తహసీల్దార్ గా ఎస్.ఎన్.లక్ష్మినారాయణ రెడ్డిని నియమించినట్లు తెలుస్తుంది. కందుకూరు రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మినారాయణ రెడ్డి ,సోమవారం ఉదయం10:30గంటలకు గుడ్లూరు ఇంచార్జ్ తహసీల్దార్గా బాధ్యతలు స్వీకరించారు.

# రెండు మృతదేహాలు లభ్యం







గుడ్లూరు (ప్రజాపాలన) : ఇద్దరు వ్యక్తులు లింగసముద్రం మండలం పెద్దపవని ఉప్పుటేరు లో గల్లంతు అయన విషయం ఈ నెల 28న శుక్రవారం జరిగింది పెద్దపవని ఉప్పుటేరు వద్ద ఈ సంఘటన జరిగింది. ఈ సంఘటనలో మొగిలిచర్ల కు చెందిన నగేళ్ళ బాబురావు 30 నగేళ్ళ అజయ్ 19 ఉప్పుటేరు లో కొట్టుకుపోయారు ఐతే పెద్దపవని ఉప్పుటేరు దగ్గరకు రాగానే ఆ గ్రామస్తులు కొంత మంది నీటి ప్రవాహం వస్తుంది అని వద్దు అని నివారించిన వారి మాటలను వినిపించుకోకుండా ఆటోలో వేగంగా ఉప్పుటేరును దాటేందుకు ముందుకు వెళ్లారు.దీంతో వెంటనే స్పందించిన పోలీస్ రెవెన్యూ పైరు సిబ్బంది గల్లంతు అయన విషయం తెలుసుకున్న డి.ఎస్.పి కండే శ్రీనివాసరావు గుడ్లూరు ఎస్పై మల్లికార్జున తహశీల్దార్ బ్రహ్మయ్య మరియు సిబ్బంది. బోట్లు సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.ఉప్పుటేరుకు సప్తకు సమీపంలో సోమవారం రెండు మృతదేహాలు లభ్యం అయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ ఐ మల్లికార్జున తెలిపారు. కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్కు మృతదేహాలను తరలించి పోస్టుమార్టం అనంతరం తల్లి దండ్రులకు ఒప్పచెప్పేము అన్నారు. బాబు రావు బార్య అజయ్ తల్లి దండ్రులు కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు. వాళ్ళను ఓదార్చడం ఎవరి తరం కాలేదు వారి జాడ తోరకడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మెట్ట పంటలను తీవ్రంగ నష్టపరచిన "నివార్ తుఫాను

### ఏ.ఒ. గీత ప్రకాష్



గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు మండల పరిధిలోని గ్రామాల్లో రైతులు వేసిన మినుము, పెసర పంటలకు "నివార్ తుఫాను"కారణంగా బాగ నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయ శాఖ అధికారులు పొలాల్లో పర్యటించి పంటనష్టంను అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం కందుకూరు, ఎ. డి. ఎ., ఎం.శేషగిరిరావు, మండల వ్యవసాయ శాఖ అధికారులు పోట్లూరు గ్రామంలో పర్యటించి రైతులతో కలిసి పొలాల్లో తిరిగి తుఫాను కారణంగా దెబ్బ తిన్న మినుము, పెసర పంటలను పరిశీలించి పంటనష్టమును అంచనా వేశారు. ఈ సందర్భంగా పొలాలు పరిశీలనకు పంట నష్టం జరిగిన రైతులు, మండల వ్యవసాయ అధికారి గీతాప్రకాస్ పాల్గొన్నారు.

# ఆదివారం నియోజకవర్గ సమస్యలుపై గ్రీవేన్స్ నిర్వహించిన కె.కె రాజు



విశాఖపట్నం (ప్రజాపాలన) : విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలోని అనేక రకాల సమస్యలు పై వచ్చే ప్రజలు కోసం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఉత్తర నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండి ప్రజలు నుండి వచ్చే వినతులు స్వీకరించి సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.



# సెలబ్రిటీల విహారయాత్రల వెనుక అసలు రహస్యం అదేనా..?



కరోనా మహమ్మారి భయంతో ఇన్నాళ్లూ ఇంటికే పరిమితమైన సెలబ్రిటీలు.. ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నారు. సినిమా షూటింగ్ లకు హాజరవుతూ బిజీగా మారిపోతున్నారు. అలానే లాక్ డౌన్ ఎత్తేసి ప్రయాణాలకు అనుమతి లభించడంతో విహారయాత్రలకు వెళుతున్నారు. ఈ మధ్య కాలంలో బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకూ చాలా మంది ప్రముఖులు హాలిడే ని ఎంజాయ్ చేయడానికి మాల్దీవులకు వెళ్లారు. ప్రశాంతమైన మాల్దీవుల బీచ్ లలో ఎంజాయ్ చేస్తూ ఆ ఫొటోలతో సోషల్ మీడియాలో హల్ చేస్తున్నారు. స్టార్ హీరోయిన్ కాజల్ కిచ్లు తన భర్తతో కలిసి హనీమూన్ కి అక్కడికే వెల్లడింది. అక్కినేని నాగచైతన్య- సమంత జంట సందడి చేసింది. మెహ్రీన్ తన ఫ్యామిలీతో కలిసి ఈ దీవుల్లో ఎంజాయ్ చేసొచ్చింది. ఇక తాప్సి అయితే అందరికంటే ముందే తన బాయ్ ఫ్రెండ్ తో కలిసి మాల్దీవులకు వెళ్లి తిరిగొచ్చింది. షాహిద్ కపూర్ – మీరా రాజ్ పుత్.. దిశా పటానీ– టైగర్ ష్రాఫ్ ఈ సీజన్ లో మాల్దీవుల విహారం చేశారు. బిపాస బసు– కరణ్ సింగ్ గ్రోవర్.. జహీర్– సాగరిక జంట కూడా మాల్దీవుల విహారంలో చిలౌట్ చేశారు. అక్షయ్ కుమార్ – కత్రినా కైఫ్ –మాధురీ దీక్షిత్ –సోనాక్షి సిన్హా –వేదిక –ప్రణీత – నేహా ధూపియా వంటి వారు కూడా మాల్దీవులను చుట్టి వచ్చారు. ఇలా సినీ ప్రముఖులు అందరూ పర్యాటకులకు భూతల స్వర్గధామంగా పేరుపొందిన మాల్దీవులకు వెళ్ళడానికి కారణం అక్కడ కరోనా ప్రభావం తక్కువగా ఉండటమే అని అనుకున్నారు. అయితే దీని వెనుక వేరే రహస్యం ఉందని తెలుస్తోంది. మాల్దీవులు ప్రభుత్వం సెలబ్రిటీలకు ఉచితంగానే అరేంజ్ మెంట్స్ చేయడమే దీనికి కారణమని ప్రచారం జరుగుతోంది. మాల్దీవులు టూరిజం డిపార్ట్మెంట్ పర్యాటక రంగాన్ని మళ్ళీ గాడిలో పెట్టడానికి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీలకు డిస్కౌంట్స్ ఇవ్వడంతో పాటు కొందరికి ఫ్రీ గా కూడా సదుపాయాలు కల్పిస్తున్నారట. వీరు అక్కడ ఎంజాయ్ చేసిన ఫోటోలను ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేయడం వల్ల మాల్దీవుల టూరిజం మళ్ళీ పుంజుకుంటోందని తెలుస్తోంది. నిజానికి చుట్టూ నీలిరంగులో మెరిసిపోయే సముద్రపు సోయగాలు.. బీచ్ లు.. వెన్నెల రాత్రులు.. ఆహ్లాదకరమైన ప్రకృతి అందాలతో మాల్దీవుల్లో ఎంజాయ్ చేయడానికి అందరూ ఆసక్తి కనబరుస్తుంటారు. కరోనా కారణంగా ఇన్నాళ్లూ పర్యాటకులు దూరమైనప్పటికీ ఇప్పుడు మళ్లీ సాధారణ స్థితికి వస్తోంది.

# మెగా మేనల్లుడి సినిమాకి ఇండస్ట్రీ నుంచి సపోర్ట్ ఉంటుందా..?




కోవిడ్ నేపథ్యంలో సినిమా థియేటర్స్ రీ ఓపెన్ చేసుకోడానికి అనుమతులు వచ్చినప్పటికీ.. థియేట్రికల్ రిలీజ్ కి మేకర్స్ ఎవరూ ముందుకు రావడం లేదు. అందులోనూ 50శాతం సీటింగ్ ఆక్యుపెన్సీతో థియేటర్ తెరవాలనే కండీషన్ ఉండటంతో సినిమాకి రిటర్న్ వస్తాయో రావో అనే ఆలోచనలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ తాను నటించిన 'సోలో బ్రతుకే సో బెటర్' చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయడానికి ముందుకొచ్చాడు. వేసవిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా కరోనా కారణంగా వాయిదా పడింది. ఇన్నాళ్లు థియేట్రికల్ రిలీజ్ చేయాలా.. డిజిటల్ రిలీజ్ కి వెళ్లాలా అనే దానిపై డైలామాలో ఉన్న మేకర్స్.. చివరకు థియేట్రికల్ రిలీజ్ కే మొగ్గు చూపారు. సినిమా రైట్స్ సొంతం చేసుకున్న జీ స్టూడియోస్ వారు ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. జీ స్టూడియోస్ వారు సాయితేజ్ 'సోలో బ్రతుకే సో బెటర్' చిత్రాన్ని సుమారు 35 కోట్లకి తీసుకున్నారని తెలుస్తోంది. ఇప్పుడున్న సగం థియేటర్స్ సగం ఆకుపెన్సీ వంటి షరతులతో సినిమాకి పెట్టిన పెట్టుబడి తిరిగి రాబట్టుకోవాలంటే సంక్రాంతి సీజన్ వరకూ ఈ మూవీ థియేటర్స్ లో ఉండాల్సిన అవసరం ఉంది. థియేట్రికల్ రిలీజ్ కి ఎవరూ రాని టైమ్ లో ధైర్యంగా ముందుకొచ్చి సినిమాను థియేటర్ లో విడుదల చేస్తున్న మెగా మేనల్లుడి సినిమాకి తెలుగు ఇండస్ట్రీ మొత్తం సపోర్ట్ చేయాల్సిన అవసరం ఉంది. ఈ సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకుని ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన తెచ్చుకుంటే మిగతా సినిమాలన్నీ థియేట్రికల్ రిలీజ్ చేయడానికి ముందుకు వస్తారు. మరి 'సోలో బ్రతుకే..' సినిమా లాంగ్ రన్ కి ఇండస్ట్రీ నుంచి మద్దతు లభిస్తుందేమో చూడాలి. కాగా సుబ్బు దర్శకత్వంలో తెరకెక్కిన 'సోలో బ్రతుకే సో బెటర్' చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించాడు. ఇందులో తేజ్ కి జోడీగా నభా నటేష్ నటించింది. థమన్ సంగీతం అందించాడు. వచ్చే నెల 25న థియేటర్స్ లో విడుదల కానుంది. 'చిత్రలహరి' 'ప్రతిరోజు పండగే' వంటి విజయాల తర్వాత సాయి తేజ్ నటించిన ఈ సినిమా హ్యాట్రిక్ సక్సెస్ అందిస్తుందేమో చూడాలి.

# ఆ బోల్డ్ సీన్స్ నేను చేయలేదు పాత్ర తీరు అది



బుల్లి తెర హాట్ బ్యూటీ విష్ణు ప్రియ 'చెక్ మేట్' సినిమా గురించి ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉంది. సినిమాలో విష్ణు ప్రియ చేసిన హాట్ సీన్స్ మరీ శృతి మించి ఉన్నాయి అంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి. హీరోయిన్ గా అవకాశాల కోసం మరీ ఇంతగా బోల్డ్ గా నటించాలా అంటూ విమర్శలు కూడా వస్తున్నాయి. అయితే తనపై కొందరు చేస్తున్న కామెంట్స్ కు విష్ణు ప్రియ విచిత్రంగా సమాధానం చెప్పింది. భగవద్గీత చదువుకునే 18 ఏళ్ల అమ్మాయిని అయిన నేను సడెన్‌గా ఇలాంటి బోల్డ్ సీన్ లో నటించడం అంటే మొదట్లో కష్టంగానే అనిపించింది. కాని కథ డిమాండ్ మేరకు ఇలాంటివి కొన్ని సార్లు తప్పవు కదా అనుకుని నటించాను అంది. ఇలాంటి బోల్డ్ సీన్స్ లో నటించాల్సి వచ్చినప్పుడు ట్రోల్స్ గురించి ముందే ఆలోచించాను. కాని ఆ సమయంలో నాకు ఆ బోల్డ్ సీన్ నేను కాదు ఆ సినిమాలోని పాత్ర చేస్తుంది. నేను ఎందుకు అంతగా ఫీల్ అవ్వాలి అనిపించింది. సినిమాలోని ఆ బోల్డ్ సీన్స్ ను దర్శకుడు చాలా కంఫర్ట్ బుల్ గా తెరకెక్కించాడు. నాకు ఎక్కడ కూడా ఇబ్బంది కలుగకుండా మరీ అశ్లీలంగా కనిపించకుండా దర్శకుడు తెరకెక్కించాడు. కనుక నేను బోల్డ్ సీన్ ల్లో నటించే సమయంలో ఇబ్బంది పడ్డ సందర్భాలు తక్కువే అంది. ఒక పాత్రలో నటిస్తున్నప్పుడు వ్యక్తిగతంకు ఆ పాత్రకు సంబంధం ఉండదు. అలాగే సినిమాలోని ఆ బోల్డ్ సీన్ లకు నా వ్యక్తిగత జీవితానికి సంబంధం లేదు అంది. అది కేవలం సినిమా మాత్రమే కనుక ఆ బోల్డ్ సీన్ నేను చేయలేదు.. నేను ఏ పాత్రలో అయితే కనిపించానో ఆ పాత్ర చేసింది అంటూ కొత్తగా వింతగా లాజిక్ ను ఈ అమ్మడు తెరపైకి తీసుకు వచ్చింది. బుల్లి తెరపై అనూహ్యంగా దూసుకు వచ్చిన ఈ అమ్మడు వెండి తెరపై ఈ సినిమాతో అలరిస్తుందా అనేది చూడాలి.

# మూడవ సారికి రెడీ.. ఆ ఆనందం చాలా గొప్పదంటున్న అనసూయ




జబర్దస్త్ యాంకర్ అనసూయ ఎప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూనే ఉంటుంది. ఏదో ఒక టాపిక్ తో నెట్టింట ఉండే అనసూయ ఈసారి తన 'థ్యాంక్యూ బ్రదర్' సినిమా తో వార్తల్లో నిలిచింది. ఈ సినిమాలో అనసూయ 9నెలల గర్భవతిగా కనిపించబోతుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ లో ఆమె గర్భవతిగా కనిపిస్తుంది. అక్క తమ్ముడు మధ్య జరిగే ఆసక్తికర సన్నివేశాల సమాహారంతో ఈ సినిమా రూపొందించినట్లుగా టైటిల్‌ను చూస్తుంటే అనిపిస్తుంది. ఇక ఈ సమయంలోనే అనసూయ ప్రెగ్నెంట్ గా కనిపించబోతున్న నేపథ్యంలో నెట్టింట్లో ఆ లుక్ పై కామెంట్స్ వస్తున్నాయి. ఇప్పటికే రెండు సార్లు ప్రెగ్నెంట్ అయిన అనసూయ మళ్లీ మూడవ సారి గర్భం దాల్చేందుకు సిద్దంగా ఉందా అంటూ ఒక నెటిజన్ ప్రశ్నించాడు. అందుకు స్పందించిన అనసూయ తల్లి అవ్వడం అనేది చాలా గొప్ప అనుభూతి. మరో సారి ఆ అనుభూతిని ఆ ఆనందను పొందేందుకు తాను సిద్దంగా ఉన్నట్లుగా అనసూయ పేర్కొంది. మాతృత్వంలో ఉన్న గొప్పతనం వల్లే మళ్లీ నేను అమ్మ అవ్వాలనుకుంటున్నట్లుగా పేర్కొంది. గతంలో గర్భవతిగా ఉన్న సమయంలో పొందిన అనుభూతి మళ్లీ పొందాలని ఉంది అందకే మూడవ సారి ప్రెగ్నెన్సీకి నేను రెడీ అంది. అయితే ఇది కేవలం సినిమా ప్రమోషన్ కోసం అన్నదా లేదంటే నిజంగానే అనసూయ ముందు ముందు మరోసారి గర్భం దాల్చే అవకాశం ఉందా అంటూ నెటిజన్స్ కు డౌటనుమానం కలుగుతోంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com